APTEL/25/A2082

# పతాకం న్యూస్

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 100 | విశాఖపట్నం | 9-1-2026 శుక్రవారం | చీఫ్ ఎడిటర్ : శ్రీనివాస్ లెక్కల | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 100 | VISAKHAPATNAM | 9-1-2026 FRIDAY | CHIEF EDITOR: SRINIVAS LEKKALA | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram

**రిపోర్టర్లు కావలెను**

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9491286902



3లో

**గిరిజన భూములపై అక్రమ నిర్మాణాలు..**

**1/70 చట్టానికి రక్షణ ఎవరు?**

**ఈ లక్షణాలు ఉంటే.. 'ఫ్యాటీ లీవర్' కావచ్చు!**



6లో



7లో

**సర్కారు బడిలో ఏఐ పాఠాలు**

### లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచస్థాయిలో

# పోటీ పడాలి: చంద్రబాబు



**అమరావతి, పతాకం న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం ముగిసింది. దాదాపు 35కు పైగా అజెండా అంశాలను ఆమోదించేందుకు గురువారం రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది. ఏపీ లాజిస్టిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. ఎంఎస్ఎంఈ పరిధిలో ఏపీ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ఆమోదించినట్లు సమాచారం. దాదాపు రూ. 200 కోట్లతో 45 ఎంఎస్ఎంఈ కామన్ ఫెసిలిటీ కేంద్రాల ద్వారా వచ్చే 5 ఏళ్లలో 500 మందికి ఉపాధి కల్పనే లక్ష్యంగా క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం అమలు కానుంది. రాష్ట్రంలో వివిధ పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో తీసుకున్న నిర్ణయాలను క్యాబినెట్‌లో ఆమోదించారు. బార్లలో అదనపు రీటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ఉపసంహరణపై మంత్రివర్గ ఉపసంఘం నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. (తరువాయి 2వ పేజీలో)

### రాయలసీమ లిఫ్ట్‌ను ఖూనీ చేశారు : జగన్



**తాడేపల్లి, పతాకం న్యూస్:** వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జగన్ మాట్లాడుతూ చంద్రబాబు దగ్గరుండి రాయలసీమ లిఫ్ట్ ను ఖూనీ చేశారన్నారు. చంద్రబాబు, ఆయన మంత్రి కలిసి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అక్కర్లేదని మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. స్టెబిలైజింగ్ రిజర్వాయర్లు కట్టకపోతే కుప్పానికే కాదు చిత్తూరు జిల్లాకు తాగునీళ్లు ఉండవని జగన్ తెలిపారు. విద్యుత్ ఛార్జీలు పెంచను అని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు బాదుడే బాదుడుతో ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు గడవక ముందే రాష్ట్రం రూ. 3 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసారని తెలిపారు.

### వైసీపీ కుట్రలను నేతలు సమర్థంగా

# తిప్పికొట్టాలి: లోకేశ్




**అమరావతి, పతాకం న్యూస్:** వైఎస్సార్సీపీ మాదిరి రప్పా రప్పా మన విధానం కాదని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. జగన్‌లా ప్రజల్ని భయపెట్టడం, బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడటం వంటివి తెలుగుదేశం సంస్కృతి కాదని ఎద్దేవా చేశారు. గురువారం ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం మంత్రులతో మంత్రి నారా లోకేశ్ అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయన వారితో వివిధ అంశాలపై చర్చించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఎంత మేర సేవ చేశామన్నదే తమ అజెండా కావాలని మంత్రులకు నారా లోకేశ్ సూచించారు. అభివృద్ధి-సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజలకు ఎంత ప్రయోజనం చేకూర్చామన్నదే కూటమి విధానమని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ కుట్రలను పార్లమెంటు వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలని మంత్రి లోకేశ్ పునరుద్ఘాటించారు. పార్లమెంట్ కేంద్రాల్లో నేతలు ఏకతాటిపై నడుస్తూ వైఎస్సార్సీపీ అసత్య ప్రచారాలకు దీటుగా బదులివ్వాలన్నారు. ప్రజావేదికలో తమకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారమయ్యేలా మంత్రులు బాధ్యత తీసుకోవాలని చెప్పారు.

# కోళ్లాల్ల రాజ్యలక్ష్మ అడ్ కో గ్యాంగ్ అక్రమాలు

### కాసులకోసం బరితెగించిన నాగమల్లా జనార్ధనరావు

- శ్రీ విశ్వ ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో భారీ అక్రమాలు
- సిక్కోలు గడ్డమీద బరితెగించిన కంత్రీ గ్యాంగ్ కన్నింగ్ చిత్రాలు
- బినామీల పేరుతో సోసైటీ... డబ్బులు దోచుకునేది మాత్రం కంత్రీ జనార్ధనరావు
- వెలుగులోకి కోళ్లాల్ల రాజ్యలక్ష్మ అడ్ కో గ్యాంగ్ అక్రమాలు
- కాసులకోసం బరితెగించిన నాగమల్లా జనార్ధనరావు..?
- విద్యాశాఖ అనుమతులు లేకుండా లక్షలాది రూపాయలు వసూళ్లు
- ఇంటర్మీడియట్ కాలేజీ లేదు.. కానీ 2026- 27 అడ్మిషన్లు అంటూ అక్రమ వసూళ్లు
- ఎంపీసీ, బైపీసీ, నీట్ ,జేఈఈ కోచింగ్ పేరుతో భారీ దోపిడీ
- ఇంత జరుగుతున్నా చోద్యం చూస్తున్న విద్యాశాఖ ఉన్నతాధికారులు
- విద్య పేరుతో తల్లిదండ్రుల రక్తం తాగుతున్న కంత్రీ గ్యాంగ్ పై అనేక ఫిర్యాదులు
- ఈ కన్నింగ్ ముఠా పేరు చెబితేనే భయపడుతున్న ఉత్తరాంధ్ర ప్రజలు
- విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కేంద్రంగా లక్షలాది రూపాయలు వసూళ్లు





**పతాకం న్యూస్ నిఘా పరిశోధనలో వెలుగు .. చూస్తున్న విస్తుపోయే వాస్తవాలు**

**'రాజ్యలక్ష్మి అండ్ కో గ్యాంగ్ అక్రమాలు' త్వరలో మీ పతాకం న్యూస్‌లో వరుస కథనాలు**

**బినామీల పేరుతో సోసైటీ డబ్బులు దోచుకునేది మాత్రం కంత్రీ జనార్ధనరావు**

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# అసలు లక్ష్యం!

లాటిన్ అమెరికాలోని వెనిజులా ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితిలో ఉంది. జనవరి మూడవ తేదీన రాజధాని కారకాస్‌పై దాడి చేసిన అమెరికా నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి తీసుకుపోయింది. నార్కో టెర్రరిస్టు అని అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టింది. తాను వెనిజులా అధ్యక్షుడినని, ఎలాంటి నేరం చేయలేదని మదురో కోర్టులో చెప్పాడు. తదుపరి ఏం జరుగుతుందో తెలియదు. తామే వెనిజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటించాడు. ఏ న్యాయశాస్త్రంలోనూ ఒక దేశాన్ని మరో దేశం నడిపించటం గురించి మనకు కనపడదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. తమకు సహకరించకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను బెదిరించాడు.ఆర్థిక, రాజకీయ "సంస్కరణలు" చేపట్టాలని, అందుకు వెనిజులా పూర్తిగా సహకరిస్తుందంటూ విదేశాంగ మంత్రి మార్కో రూబియోను ట్రంప్ ఆదేశించాడు. ఒక పెద్ద బృందం అక్కడికి వెళ్లనుందని సలహాదారు స్టీఫెన్ మిలర్ చెప్పాడు. దీనంతటి అసలు ఉద్దేశం వెనిజులా లోని చమురు నిక్షేపాలను ఆక్రమించుకోవడం. అమెరికా చర్యను ఐరాస ఖండించింది. ప్రపంచ ప్రజాస్వామ్యానికి మాతృమూర్తి వంటిది భారత్ అని చెబుతున్న ప్రధాని నరేంద్రమోడీ ఈ దుర్మార్గాన్ని ఖండించకుండా మౌన ముద్ర దాల్చారు. తాను భారత్ పట్ల సంతోషంగా లేనని ట్రంప్ ప్రకటించాడు. అతగాడిని "సంతుష్టీకరించేందుకే" మౌన దౌత్యమా! మొత్తానికి మోడీ అమెరికా పట్ల వ్యవహరిస్తున్న తీరు అలీన విదేశాంగ విధానానికి పూర్తి వ్యతిరేకమైనది. మదురోను ఎలా పట్టుకున్నారు, అందుకు అనుసరించిన పద్ధతేమిటి అనే అంశాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది. కొన్ని నెలల పాటు మదురో నివశించే భవనం లాంటిదే ఒకటి ఏర్పాటు చేసి రెక్కీ నిర్వహించారని, మదురో సిబ్బందిని ప్రలోభపెట్టి వివరాలు తెలుసుకున్నట్లు చెబుతున్నారు. అపహరణ సమయంలో జరిగిన ప్రతిఘటనలో 80 మంది మరణించారని, వారిలో 32 మంది క్యూబన్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ప్రస్తుతం అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డెల్సీ రోడ్రిగజ్, ఆమె సోదరుడు జార్జి ఇద్దరూ వామపక్ష గెరిల్లా కుటుంబం నుంచి వచ్చిన వారే. మదురో పాలకుడైతే జార్జి విధానాల రూపకల్పనలో భాగస్వామిగా ఉన్నాడు. వారి తండ్రి జార్జి ఆంటోనియో రోడ్రిగజ్ 1970వ దశకంలో వెనిజులా నిరంకుశత్వాన్ని వ్యతిరేకించిన గెరిల్లా పోరాట యోధుడు. అతన్ని పట్టుకొని పోలీసులు కస్టడీలో చంపివేశారు. డెల్సీ అమెరికా విదేశాంగ మంత్రితో సంబంధాలు కలిగి ఉన్నారనే వార్తలు వచ్చాయి. ఇవి ఛావెజ్ అభిమానుల్లో అనుమానాలు రేకెత్తించటానికి ఎత్తుగడగా వ్యాపింపచేసినవి కూడా కావచ్చు. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతి సూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించిన ఉదంతాలు కోకొల్లలు. అది సమర్థించని నియంతలు లేరు, మారణకాండ లేదు. తమ దారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తరువాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో, ప్రపంచానికి ఎలాంటి ముప్పురానుందో! రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ హిట్లర్ యూదుల మారణకాండకు పాల్పడినా, అనేక దేశాలను ఆక్రమించుకోవటం ప్రారంభించినా "ప్రజాస్వామిక ముసుగు" వేసుకున్న దేశాలేవీ అడ్డుకోలేదు, అమెరికా ఆయుధాలు కూడా అందించింది. సోవియట్ కమ్యూనిస్టుల మీదకు వెళ్లినపుడు సోషలిస్టు వ్యవస్థను అంతం చేస్తాడని కమ్యూనిస్టు వ్యతిరేకులందరూ ఆనందించారు. ఉక్కు మనిషి స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించి చుక్కలు చూపించిన తరువాత హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరు ? తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. అది అక్కడితోనే ఆగదు. రెండవ ప్రపంచ యుద్ధంతో భౌతిక వలసలు సాధ్యం కాదని గ్రహించిన సామ్రాజ్యవాదులు ప్రపంచీకరణ పేరుతో మార్కెట్లను స్వాధీనం చేసుకొనేందుకు చూశారు. అది కూడా సాధ్యం కాదని అనుభవం తేల్చింది. అందుకుగాను అంతకు ముందునాటి ఆక్రమణలు మినహా మరో మార్గం లేదని, గతంలో తమ పెరటి తోటగా పరిగణించిన లాటిన్ అమెరికాతోనే ప్రారంభం అని వెనిజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్‌లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్యవాదంగా చరితలో నమోదైంది. ప్రస్తుతం ప్రపంచంలో అస్థిర పరిస్థితి రోజు రోజుకూ పెరుగుతున్నట్లుగా ఉంది. ఉక్రెయిన్, పాలస్తీనాలోని గాజా, వెస్ట్ బ్యాంక్, కాంగో, సూడాన్‌లో దాడులు, అంతర్యుద్ధాలు, రష్యా, ఇరాన్, వెనిజులా లపై ఆంక్షలు, ఐరాస ప్రసంగాల వేదికగా మారి చేష్టలుడిగి చూస్తున్నదిగా మారటం, సోవియట్‌తో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తరువాత అమెరికా అనేక దేశాల మీద దాడులకు పూనుకోవటం, సిరియా, లిబియాల్లో జోక్యం, గాజాలో ఇజ్రాయిల్ మారణకాండకు మద్దతు, ఇరాన్‌పై దాడి, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో పరాభవం. మొత్తం మీద ప్రపంచంలో విలువైన వనరులను చేజిక్కించుకొనేందుకు అడ్డగోలు చర్యలకు పాల్పడుతున్న అమెరికా తీరు ఇటీవలి కాలంలో మరింతగా ప్రపంచానికి తేటతెల్లమైంది.

## ఏపీలో పలు కోర్టులకు బాంబు బెదిరింపులు



**అమరావతి, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు కోర్టులకు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. ఏలూరు జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు వచ్చింది. అదే సమయంలో చిత్తూరు జిల్లా కోర్టుకు కూడా బాంబు బెదిరింపులచ్చాయి. బాంబులు పెట్టినట్లు మెయిల్ ద్వారా దుండగులు సందేశం పంపించారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. రంగంలోకి దిగిన పోలీసులు కోర్టు ప్రాంగణాన్ని ఖాళీ చేయించి అణువణువు బాంబు స్క్వాడ్‌తో గాలిస్తున్నారు. మరికొన్ని జిల్లా కోర్టులకు సైతం బాంబు బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఏలూరు జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు కలకలం రేపింది. మధ్యాహ్నం 1:35 గంటలకు మెయిల్ రావడంతో వెంటనే అలర్ట్ అయిన పోలీసులు కోర్టు కాంప్లెక్స్‌కు చేరుకుని తనిఖీలు నిర్వహించారు. దీంతో కోర్టు ఆవరణ నుంచి లాయర్లను పోలీసులు బయటకు పంపించి వేశారు. కోర్టు ఆవరణలో పోలీసులు, బాంబు స్క్వాడ్ తనిఖీలు చేపట్టారు. మరోవైపు చిత్తూరు జిల్లా కోర్టుకు సైతం బాంబు బెదిరింపులచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు రంగంలోకి దిగారు. బాంబు స్క్వాడ్, ఫైర్ సిబ్బంది కోర్టు ప్రాంగణానికి చేరుకున్నారు. కోర్టు ప్రాంగణాన్ని మొత్తం ఖాళీ చేయించారు. కోర్టును ఖాళీ చేయించిన అనంతరం అణువణువు బాంబు స్క్వాడ్‌తో గాలిస్తున్నారు. గతంలో చిత్తూరు జిల్లా కోర్టులో బాంబు పేలిన నేపథ్యంలో కోర్టు సిబ్బంది, ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

## వెలంకాయలపాలెం గ్రామంలో చెరువు ఆక్రమణతో రైతుల ఆవేదన



**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం వెలంకాయలపాలెం గ్రామం లో చెరువు ఆక్రమణతో రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి అడ్డుకునే ఆక్రమణలపై అధికారులు స్పందిం చాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. కొండపాలెం పంచాయతీకి చెందిన వెలంకాయలపాలెం గ్రామ రైతులు, గ్రామ ప్రజలు చెరువు ఆక్రమణ సమస్యతో చాల ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ ప్రజల చెబుతున్న వివరాలు ప్రకారం, వారి గ్రామానికి సమీపంలోని సర్వే నెంబర్ 91 (ఎల్ పి నంబర్: 1788)లో విస్తారంగా 7.87 ఎకరాల పరిమాణంలో ఉన్న చెరువు ఇప్పుడు సుమారు 4 ఎకరాలకే పరిమితమైపోయింది. ఇది ఎంతో ఆందోళనకరమైన విషయం అని వారు భావిస్తున్నారు. రైతులు బేజవాడ వాసు, శ్రీను, మణికంఠ, ప్రసాద్, సూర్యచంద్ర, సత్తిరాజు, పెంటయ్య, నాగేశ్వరరావు, చిరంజీవి మరియు ఇతర గ్రామ ప్రజలు చెబుతున్న దాని ప్రకారం చెరువు మా గ్రామానికి జీవనాధారం. పంట కాలంలో ఈ నీరే మా పొలాలకు ఉపయోగపడుతోంది. కానీ ఇప్పుడు చెరువుకు ఆనుకొని ఉన్న కొందరు వ్యక్తులు గట్టులు వేసి స్వంత భూమిగా చేసుకున్నారు. చెరువు మీద మట్టి వేసి, గడ్డలు వేసి, దున్ని పంటలు వేసుకుంటున్నారు. దీనివల్ల వర్షపు నీరు చెరువుకు రాకుండా బయటకు వెళ్తాంది. కొద్ది కాలంలో చెరువు పూర్తిగా లేకపోవడమే ప్రమాదమని మా భయం," అని వారు పేర్కొన్నారు. చెరువు ఆక్రమణ కారణంగా గ్రామంలో ఇతర కార్యక్రమాలకు కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు చెప్పారు. "మా గ్రామంలో ఎవరు చనిపోయిన, అంత్యక్రియల సమయంలో ఆ చెరువు దగ్గరే సాంప్రదాయ కార్యక్రమాలు చేస్తాం. కానీ ఇప్పుడు ఆ ప్రాంతమంతా ఆక్రమించబడటంతో విధులు నిర్వర్తించడానికి కూడా స్థలం లేదు" అని వారు వాపోయారు. అలాగే గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు చేసే సందర్భంలో కూడా ఒక పెద్ద సమస్య ఎదురవుతోందని చెప్పారు. "ఎవరి భూమికి ఎదురుగా చెరువు ఉంటే, వాళ్లే చెరువులో గట్టులు వేసి తమ పొలాలకు జోడించుకుంటున్నారు. నీరు వెళ్లే దారులు కూడా మూసేశారు. చెరువుకు వచ్చే వాననీరు నిల్వ కావడమే కాదు, చెరువు రూపం పూర్తిగా మారిపోతోంది. ఇలా కొనసాగితే మా గ్రామం దశాబ్దాలుగా ఆధారపడిన నీటి వనరును పూర్తిగా కోల్పోతాం" అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామ ప్రజలు పలుమార్లు స్థానిక అధికారులు మరియు రాజకీయ నాయకులను కలసి పిర్యాదు చేశారనే సమాచారముంది. అయితే రాజకీయ కారణాలు, ఇతర ప్రలోభాల కారణంగా ఈ సమస్య ఇప్పటి వరకు పరిష్కారం కాలేదని వారు తెలిపారు. ఇప్పుడు అయినా రెవెన్యూ అధికారులు స్వయంగా సర్వే నిర్వహించి, ప్రభుత్వ రికార్డుల ప్రకారం చెరువు సరిహద్దులు గుర్తించి ఆక్రమణదారులపై చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కానట్లయితే గ్రామానికి పెద్ద నష్టం వాటిల్లుతుందనీ, పంట సాగు, నీటి నిల్వ, పర్యావరణం అన్నీ దెబ్బతింటాయని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. చెరువులు కేవలం నీటి వనరులు మాత్రమే కాకుండా గ్రామ జీవనాధారాలు అని వారు గుర్తుచేశారు.

## దిగుడు పుట్టు దాలిగుమ్మడి గ్రామాలలో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు

**హుకుంపేట, పతాకం న్యూస్:** హుకుంపేట మండలం హుకుంపేట పంచాయితీ డి. చింతల వీధి, దిగుడు పుట్టు, దాలి గుమ్మడి 3 గ్రామాలలో దగ్గరుండి సర్పంచ్ సమిడ పూర్ణిమ, పంచాయతీ అభివృద్ధి అధికారి సత్యనారాయణ తో కలిసి స్ట్రీట్ లైట్స్ వేయించడం జరిగింది అని, ఈ సందర్భంగా సర్పంచ్ పూర్ణిమ మాట్లాడుతూ 3 గ్రామాలలో పూర్తిగా లైట్స్ వేయించామని, ఇంకా హుకుంపేట గ్రామంలో కూడా పూర్తి చేయిస్తామని, ఆమె తెలిపారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమిడ. పూర్ణిమ, పంచాయతీ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, వార్డు మెంబర్ కొంతిలి బాలన్న, పేసా కమిటీ సభ్యులు వీర్రాజు, రామయ్య, మాజీ వాలంటీర్ రాజారావు, గ్రామస్తులు విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం మార్పుల వెనుక పేదల హక్కులను హరించే కుట్ర : రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, పతాకం న్యూస్:** ఉపాధి హామీ పథకం మార్పుల వెనుక పేదల హక్కులను హరించే కుట్ర దాగి ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన నిబంధనలపై రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ విసఅ?తత స్థాయి సమావేశంలో సిఎం మాట్లాడుతూ ా ఉపాధి హామీ పథకం మార్పుల వెనుక పేదల హక్కులను హరించే కుట్ర దాగి ఉందని ఆరోపించారు. పేదలపై కక్షతోనే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మారుస్తున్నారని మండిపడ్డారు. నిబంధనల మార్పు పేరుతో ఈ పథకాన్ని శాశ్వతంగా కనుమరుగు చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని విమర్శించారు. అధికారం ఉందని, మెజారిటీ ఉందని చట్టసభలను ఉపయోగించుకుని పేదలను అణచివేస్తామంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ పథకం ఎందరో పేదల జీవితాల్లో మార్పు తెచ్చిందని గుర్తుచేశారు. 2024 ఎన్నికల్లో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్నే మార్చేయాలని బిజెపి భావించిందని, కానీ ప్రజలు అప్రమత్తమై వారిని 240 సీట్ల వద్దే నిలువరించారని రేవంత్ రెడ్డి అన్నారు. తద్వారా కార్పొరేట్లకు దేశాన్ని కట్టబెట్టే ప్రయత్నం తాత్కాలికంగా ఆగిపోయిందని తెలిపారు. ఓట్లను తొలగించేందుకు కేంద్రం తీసుకువచ్చిన ఎస్ఐఆర్ విధానం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, దీనిని ప్రజలందరూ గమనించాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళా సిఎం రేవంత్ రెడ్డి 9 ఉమ్మడి జిల్లాల్లో బహిరంగ సభలను నిర్వహించనున్నారు. గురువారం గాంధీ భవన్‌లో జరిగిన టీపీసీసీ, పీఏసీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగాా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకూ 9 ఉమ్మడి జిల్లాల్లో బహిరంగ సభలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ విడుదలయ్యింది.

## గంగవరం మండలంలో రైతు ఉత్పత్తి దారుల సంస్థ ద్వారా లాభసాధకం కార్యక్రమం



**గంగవరం, పతాకం న్యూస్:** రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలం గంగవరంలో వెలుగు ఆఫీస్ నందు రైతు ఉత్పత్తి దారుల సహకార సంస్థ బి ఓ డీ మీటింగ్ ఎఫ్ పీ ఓ ప్రెసిడెంట్ కోసూరి రాజారెడ్డి అధ్యక్షణ జరిగింది. ఈకార్యక్రమానికి గంగవరం మండలం ఎంపీడీవో లక్ష్మణరావు మాట్లాడుతూ గంగవరం మండలంలో రైతు ఉత్పత్తి దారుల సంఘాలు ఎన్ని ఉన్నాయి గ్రూపులో యాక్టివ్ గా ఎన్ని ఉన్నాయి ఎన్ని గ్రూపులకు లోన్లు ఇచ్చారు ఇప్పటివరకు ఎంత రికవరీ అయింది ఇంకా ఎంత రికవరీ రావాల్సి ఉంది అని అడిగి తెలుసుకున్నారు ఏపిఎం అప్పలకొండ రైతు సంఘాలను ఉద్దేశించి రైతులు పండించే పంటను రైతు ఉత్పతి సంఘాల ద్వారా కొనుగోలు చేయాలి గ్రూపులను బలోపేతం చేయాలి అని తెలియపరిచారు ఈ కార్యక్రమానికి. బి ఓ డి లు చిన్న సంఘాల లీడర్లు మండల అధికారి ఎంపీడీవో లక్ష్మణరావు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

## పోటీ పడాలి: చంద్రబాబు

మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో మైక్రో బ్రువరీలు ఏర్పాటుకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం నివేదికపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జల్‌జీవన్ ద్వారా నీటి సరఫరాకు రూ.5 వేల కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారెంటీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జల రవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ రూపొందించాలని సీఎం చంద్రబాబు సూచించారు. కేబినెట్ భేటీలో అజెండా అంశాలు ముగిశాక రాజకీయ, తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చర్చించారు. లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచ స్థాయితో పోటీ పడాలని చెప్పారు. జల రవాణా మెరుగు పరుచుకుంటే మనం అభివృద్ధి పథంలో ముందుంటామని వెల్లడించారు. ఇందుకు అనుగుణంగా ప్రతీ తీరప్రాంత జిల్లాలో ఓ పోర్టు ఏర్పాటు కావాలని స్పష్టం చేశారు. జగన్ హయాంలో విధించిన రూ.4490 కోట్లు ట్రూ అప్ చార్జీలు ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరిస్తోందని సీఎం తెలిపారు. యూనిట్ విద్యుత్ చార్జీ రూ.5.19 నుంచి రూ.4.90కి తగ్గించామని గుర్తు చేశారు. దీనిని మార్చి నాటికి రూ.4.80కి తగ్గించాలని సీఎం మంత్రులకు సూచించారు. 2029 నాటికి యూనిట్ విద్యుత్ ఛార్జి రూ.1.19 తగ్గేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉత్పత్తి పెంచుకుని, ట్రాన్సిమిషన్ లాస్ తగ్గించాలని అలానే ధాన్యం సేకరణ ఈసారి రికార్డు స్థాయిలో చేశామని అన్ని రకాల పంటలు కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. రైతులను కూడా ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలని తెలిపారు. పర్యాటకరంగం ఓ గేమ్ ఛేంజర్ అని ఈ రంగంలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. సముద్రంలో కలిసే జలాలు 2 తెలుగు రాష్ట్రాలు ఉపయోగించుకుంటే మేలు కదా అని సీఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. నీరు ఊరికే సముద్రం పాలవుతే ఎవరికీ ఉపయోగం ఉండదని, నీటి లభ్యత ఉంటే రైతులు కొత్త పంటలు వేసుకోవచ్చని తెలిపారు. పోలవరం పూర్తయితే కృష్ణా జలాల్ని విశాఖకు తీసుకెళ్లవచ్చని స్పష్టం చేశారు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోతే మనపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల సమన్వయంతో ప్రతీ ప్రాజెక్టు గ్రౌండ్ అవ్వాలని తేల్చిచెప్పారు. ఫెర్రో ఎల్లాయిస్ యూనిట్లు 70 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఫెర్రో ఎల్లాయిస్ యూనిట్లకు ఏడాది పాటు విద్యుత్ రాయితీలు కల్పిస్తే, తర్వాత అవే విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటాయని తెలిపారు. చీరాల టూరిజం హబ్‌గా మారుతోందని పర్యాటక రంగాన్ని అక్కడ మరింత ప్రోత్సహించాలని సూచించారు.

# గిరిజన భూములపై అక్రమ నిర్మాణాలు..1/70 చట్టానికి రక్షణ ఎవరు?



**దుంబ్రిగూడ, పతాకం న్యూస్:** మండల కేంద్రంలోని అరకు సచివాలయానికి ఆమడ దూరంలో నేషనల్ హైవే రోడ్డు ఇరువైపులా గిరిజనేతరులు బినామీ పేర్లతో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని ఆదివాసీ గిరిజన సంఘం దుంబ్రిగూడ మండల అధ్యక్షులు పాంగి డొంబు, కార్యదర్శి పాంగి సత్యనారాయణ ఆరోపించారు. ఈ అక్రమ నిర్మాణాలకు రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు సహకారం అందిస్తున్నారా అని సందేహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయానికి దగ్గర్లోనే కురిడి గ్రామానికి చెందిన వెల్డర్ నందీశ్వరరావు 1/70 చట్టాన్ని ఉల్లంఘించి రెండవ అంతస్తు భవనం నిర్మించుకున్నారని వారు ఆరోపించారు. నేషనల్ హైవే పక్కన శాశ్వత నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గిరిజనుడు చిన్న దుకాణం పెట్టుకుంటే వెంటనే తొలగిస్తారని, కానీ గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలకు మాత్రం మౌనం వహిస్తున్నారని విమర్శించారు. గిరిజన చట్టాలను కాపాడాల్సిన అధికారులే నిశ్శబ్దంగా ఉంటే, చట్టాల రక్షణకు ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. ఈ అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని, గిరిజన చట్టాలను అమలు చేయాలని అల్లూరి జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్‌లు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు

# చోడవరం షుగర్ ఫ్యాక్టరీ రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్



**దేవరపల్లి, పతాకం న్యూస్:** ఈరోజు అనకాపల్లి జిల్లా చోడవరం, మాడుగుల నియోజకవర్గం చోడవరం షుగర్ ఫ్యాక్టరీ చెరుకు క్రషింగ్ ప్రారంభించాలని వెంటనే రైతులకు, కార్మికులకు బకాయిలు చెల్లించాలని... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతు సంఘాలు,అఖిలపక్ష పార్టీలు,ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు కలిసి అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు,అనకాపల్లి జిల్లా అధ్యక్షులు,చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త .గుడివాడ అమర్నాథ్ మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు, మాడుగుల నియోజకవర్గం సమన్వయకర్త బూడిబిముత్యాలనాయుడు , మాజీ ప్రభుత్వ విప్ యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త .కరణం ధర్మశ్రీ ,అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త అరకు పార్లమెంట్ పరిశీలకులు .బొడ్డేడ ప్రసాద్ ,అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ,మరియు లిచోడవరం మండలం పార్టీ అధ్యక్షులు శరగడం సిమ్మినాయుడు ,ఆమ్ ఆద్మీ పార్టీ చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ .వేగి మహాలక్ష్మనాయుడు , సీపీఐ పార్టీ శ్రీ.రెడ్డి పల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయ డిగ్రీ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**అరకులోయ, పతాకం న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అరకు వ్యాలీలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ కె. భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయనే అధ్యక్షత వహించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ పి. సుందరి రాణి పర్యవేక్షణలో కార్యక్రమం ఘనంగా సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రత్యేక అతిథిగా మహిళా కళాశాల ప్రిన్సిపల్ పి.చలపతిరావు హాజరయ్యారు.సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి మంటలు వేసి సంప్రదాయాన్ని ఆచరించారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ సభ్యులు వై. విజయలక్ష్మి, ఎం. అనిత కుమారి, కె. భవాని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. నాగబాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. కొండబాబు, అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, ఎస్. రాజు, బి. లచ్చన్న, ఎస్. సోంబాబు, ఎస్. సురేష్, వి. కామేశ్వరరావు, ఎస్. అప్పారావు, ఎస్. దొన్ను, సిహెచ్. వన్యపాల్, మహిళా కళాశాల అధ్యాపకులు తో పాటు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వారపు సంతకు సంక్రాంతి శోభ



**చింతపల్లి, పతాకం న్యూస్:** మండల కేంద్రం వారపు సంతకు సంక్రాంతి శోభ సంతరించుకున్నది. సంక్రాంతికి ముందు సంత కావడంతో భారీ సంఖ్యలో గిరిజనులు తరలి వచ్చారు. మైదాన ప్రాంతాలకు చెందిన దుస్తులు, ఫ్యాన్సీ, కిరాణా వర్తకులు ప్రత్యేక దుకాణాలను ఏర్పాటు చేశారు. ఆదివాసీలు పిండి వంటలకు కావాల్సిన కిరాణా, గృహాల అలంకరణకు వినియోగించే రంగులు, దుస్తుల దుకాణాల వద్ద అధికంగా కనిపించారు. సాయంత్రం వరకు సంత ప్రాంతం గిరిజనులు, వర్తకులతో రద్దీగా కనిపించింది.

# వృద్ధులకు రగ్గులు పంపిణీ చేసిన గిరిజన సంఘం నాయకులు



**అనంతగిరి , పతాకం న్యూస్:** పంచాయతీ మారుమూల గ్రామాలు అభివృద్ధితో పాటు చలికాలం దృష్టిలో పెట్టుకొని పేద ఆదివాసి గిరిజన లకు రగ్గులు పంపిణీ కార్యక్రమం ఆదివాసి గిరిజన సంఘం ముమ్మరం చేపడుతుందని అనంతగిరి సిపిఎం జెడ్పిటిసి ధీసరి. గంగరాజు అన్నారు. చిన్న జీయర్ స్వామి అందజేసిన రగులను మండల గిరిజన సంఘం ఆధ్వర్యంలో అనంతగిరి పంచాయతీ పరిధి లక్ష్మపురం .రాజు పాక. డెకపురం గ్రామాలకు చెందిన 100 మంది కుటుంబ గిరిజనులకు రగులు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులకు హాజరై గిరిజనులకు ఉద్దేశించి మాట్లాడారు. పంచాయితీ సర్పంచ్ ఎంపీటీసీల సహకారంతో జిల్లా పరిషత్ నిధులతో అనేక గ్రామాల్లో సిసి రోడ్లు చెక్ డాంలు డ్రైనేజీలు తాగునీటి వంటి అభివృద్ధి పనులు చేపట్టమని తెలిపారు. అందులో భాగంగానే టోకూరు పంచాయతీలో సుమారు రెండు కోట్లు. అనంతగిరి పంచాయతీలో రెండు కోట్ల 50 లక్షలు పైగా గ్రామాలకు అటు ప్రభుత్వం ఇటు పంచాయతీ నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత ఈ ఒక్క సిపిఎం పార్టీకే దక్కిందని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి అభివృద్ధి చేపట్టే నాయకులను గెలిపించి మరింత గ్రామాల అభివృద్ధికి ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని గిరిజనులను కోరారు. రాబోయే ఎన్నికలలో ఇటువంటి నాయకులను గెలిపించుకొని అభివృద్ధి దిశగా ముందుకు అడుగులు వేయాలని గిరిజన ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో టోకూరు సిపిఎం సర్పంచ్ కిల్లో. మొస్య. గిరిజన సంఘం మండల నాయకులు ఎస్. నాగులు. వార్డు మెంబర్ జన్ని. సుబ్బారావు గిరిజన సంఘం పేసా కమిటీ సభ్యులు ఎన్. చిన్న గంగులు జె. అప్పారావు. గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోదులపాలెం విద్యార్థుల సమస్యపై ఆందోళన



**గొలుగొండ, పతాకం న్యూస్:** గొలుగొండ మండలం కొమిర పంచాయతీలోని కోదులపాలెం గ్రామస్తులు మండల విద్యాశాఖ అధికారి ఓ.సత్యనారా యణను కలిసి,తమ గ్రామ పాఠశా లలో 3, 4, 5 తరగతులను పున:ప్రారంభించాలని విన్నవించారు. ప్రభుత్వ ఆదేశం (జీవో 117) ప్రకారం ఈ తరగతులను సమీపంలోని ఏటిగైరంపేట యూపీ స్కూల్‌కు మార్చడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు.ప్రస్తుతం కోదులపాలెం పాఠశాలలో 1, 2 తరగతులు మాత్రమే నడుస్తున్నాయి. వర్షాకాలంలో ఏటిగైరంపేటకు వెళ్లే మార్గంలో పెద్ద వాగు దాటవలసి ఉండటంతో విద్యార్థులు పాఠశాలకు హాజరు కావడం కష్టమవుతోందని, దీంతో గైర్హాజరీ పెరుగుతోందని గ్రామస్తులు వివరించారు. అదే జీవో ప్రకారం కొమిర గ్రామంలోని పాఠశాలను పూర్తిగా మూసివేయడంతో విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పెద్దల తీర్మానం మేరకు 3–5 తరగతులను కోదులపాలెం గ్రామంలోనే తిరిగి ప్రారంభించాలని వారు కోరారు.ఈ విషయంపై మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారి ఓ. సత్యనారాయణ,ఈ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీస్తుళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రి నాయుడు,రామకృష్ణ,నాని, చంద్రరావు,శివ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు తమ వినతిని పరిగణనలోకి తీసుకుని త్వరలో సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

# రాజవొమ్మంగిలో వన్యప్రాణుల పర్యవేక్షణ శిక్షణ కార్యక్రమం

**రాజవొమ్మంగి, పతాకం న్యూస్ :** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక అటవీ శాఖ అధికారి గుమ్మడి ఉషారాణి ఆధ్వర్యంలో "ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ ఎక్సర్సైజ్ 2026" అనే కార్యక్రమాన్ని అటవీ శాఖ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రపంచంలోనే అతి పెద్ద వన్యప్రాణుల పర్యవేక్షణ శిక్షణ కార్యక్రమం అని తెలిపారు. ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒక్కసారి భారత దేశమంతటా జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా బుధవారం రాజవొమ్మంగి రేంజ్ పరిధిలో మొదలు పెట్టామని తెలిపారు. ఈ కార్యక్రమం ఈరోజు నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తామని అన్నారు. ఈ రేంజ్ పరిదిలో ప్రతిబీట్ లో వన్యప్రాణుల సంకేతాలను గుర్తించి వాటి సర్వే చేయడం అలాగే లైన్ ట్రాన్సెక్ట్ పద్ధతిలో మాంసాహార జంతువులు, శాఖాహార జంతువులు గణన మరియు ఫారెస్ట్ విజిటేషన్ ,గ్రౌండ్ కవర్ పాయింట్స్ గణించడం జరుగుతుందని మీడియాకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి విలువిద్య పోటీలకు ఎంపికైన యువ ఆర్చర్- ఆర్థిక సాయం కోసం ఎదురుచూపు



**అరకులోయ, పతాకం న్యూస్:** అరకువేలి మండలం బస్కి పంచాయతీకి చెందిన బొన్సుగూడ గ్రామానికి స్వాభి జైప్రసాద్ అనే యువ ఆర్చర్ జాతీయ స్థాయి విలువిద్య పోటీలకు ఎంపికయ్యారు. మణిపూర్ రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌లో జనవరి 14 నుంచి 19 వరకు జరిగే ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాతలు సహాయం అందించాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర విజ్ఞప్తి చేశారు. స్వాభి జైప్రసాద్ ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లాలోని జోగింపేట సీఓఈ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్నారు. గత నవంబర్ 7, 8, 9 తేదీల్లో పాడేరులో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-19 విలువిద్య పోటీల్లో ఇండియన్ రౌండ్ విభాగంలో మొదటి స్థానం సాధించి జాతీయ స్థాయికి అర్హత సంపాదించారు.నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన స్వాభి ఆర్థిక ఇబ్బందుల వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని కిల్లో సురేంద్ర తెలిపారు. ప్రభుత్వం తక్షణమే అన్ని ఖర్చులు భరించి పోటీలకు పంపే ఏర్పాట్లు చేయాలని, లేదంటే దాతలు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.సహాయం అందించాలనుకునేవారు స్వాభి జైప్రసాద్‌ను ఈ ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు: 8247241366, 7416494625.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు_. రామారావు, బి. దశరథ్, స్వాభి అప్పలస్వామి పాల్గొన్నారు.

# 'ఒత్తిడి నిర్వహణ ఉమైండ్‌ఫుల్‌నెస్'పై అవగాహన శిబిరం



**కొయ్యూరు, పతాకం న్యూస్ :**కొయ్యూరు మండలం, మర్రిపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒత్తిడి నిర్వహణ మరియు మైండ్‌ఫుల్‌నెస్ పద్ధతులు అనే అంశంపై అవగాహన వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం పీఎంఉఉషా పథకం కింద జీఐఈఐ గ్రాంట్లతో,జేఎస్ స్కిల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ వర్క్‌షాప్‌ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాడేరు ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ కార్యక్రమానికి జీడీసీ పాడేరు కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.చిట్టబ్బాయి చైర్‌పర్సన్‌గా వ్యవహరించగా,జీడీసీ మర్రిపాలెం ప్రిన్సిపాల్ డ్యా..సుధ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించారు.కార్యక్రమ సమన్వయకర్తగా డా.జి.పుష్ప ధనుంజయ్,సహ సమన్వయకర్తగా చరిత్ర అధ్యాపకురాలు భువనేశ్వరి దేవి పాల్గొన్నారు.వర్క్‌షాప్‌కు ముఖ్య వనరుల వ్యక్తిగా శ్రీమతి జి.రమాదేవి,డైరెక్టర్ఉడీడీఓ ఎక్స్‌పో లిమిటెడ్ హాజరై విద్యార్థులకు ఒత్తిడి నిర్వహణ,మానసిక ప్రశాంతత, మైండ్‌ఫుల్‌నెస్ పద్ధతులపై విస్తృత అవగాహన కల్పించారు.తన అనుభవాలతో పాటు ప్రాక్టికల్ ఉదాహరణల ద్వారా విద్యార్థులను ప్రేరేపించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.వి..టి. మహాలక్ష్మి,రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డా.శ్రీవిద్య,హిందీ అధ్యాపకురాలు సౌమిత్రి, అర్థశాస్త్ర అధ్యాపకుడు డా.శ్రీనివాస్ రావు, వాణిజ్య శాస్త్ర అధ్యాపకుడు బి.శేఖర్,సీటీసీ విశాఖపట్నం నుండి లలిత,వసంత తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.వర్క్‌షాప్ సందర్భంగా విద్యార్థులు చురుకుగా పాల్గొని వనరుల వ్యక్తితో ప్రత్యక్షంగా సంభాషించారు. తమ ఒత్తిడి అనుభవాలను పంచుకొని, మైండ్‌ఫుల్‌నెస్ పద్ధతులపై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు ఈ వర్క్‌షాప్ తమకు మానసికంగా ఎంతో ఉపయుక్తంగా ఉందని ఫీడ్‌బ్యాక్ ఇచ్చారు.

# గోవాడ సుగర్స్ వద్ద బిక్షాటనతో నిరసనలు



**చోడవరం, పతాకం న్యూస్ :** ఏ.పి. రైతు సంఘం ఆధ్వర్యంలో బకాయిలు, ఫ్యాక్టరీలో క్రషింగ్ పై జరుపుతున్న నిరసన దీక్షలను అధికార కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో,.... బిక్షటన దిక్కంటూ అరవరోజైన తీవ్ర నిరసనలకు దిగారు. రైతాంగం, కార్మికులు జరుగుతున్న నిరసనలను గుర్తించిన ఫ్యాక్టరీ సభ్య రైతులు, కార్మికులు సమస్యలపై ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఈ మేరకు కార్మిక కర్షక నేత రెడ్డిపల్లి మాట్లాడుతూ గత సీజన్లో సరఫరా చేసిన చెరుకు రైతులు, కార్మికులు బకాయిలు, చెల్లించాలని, చనిపోయిన సభ్య రైతులకు, సంక్షమ నిధి నుండి ఇవ్వవలసిన 30 వేల రూపాయలు మెంబర్స్ వెల్ఫేర్ ఫండ్ కారుణ్య చెల్లింపులు జరపాలని, సంక్రాంతి పండుగకు కార్మికుల కుటుంబాలు పస్తులుంచకుండా జీత భత్యాలు ఇప్పించమని తదితర కార్మికులు కర్షకుల సమస్యల. చోడవరం మాడుగుల నర్సీపట్నం నియోజకవర్గాల్లోని సుమారు రెండు లక్షల మందికి పైగా రైతు, కార్మిక కుటుంబాలు గోవాడ సుగర్స్ పై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారని తెలియజేశారు కార్మిక సంఘం నాయకులు సరగడం రామనాయుడు మాట్లాడుతూ. రిటైర్మెంట్ కార్మికులకు గ్రాడ్యుటీ ఇతర బెనిఫిట్స్ చెల్లించాలని, విధులకు రాకుండా నిలుపుదల చేసిన ఎన్.ఎం.ఆర్. కార్మికులు, కారుణ్య నియామక ఓచర్ పేమెంట్ కార్మికులును ఇది విధులకు తీసుకోలేని కారణంగా వారికి మరల విధుల్లోకి తీసుకునే వరకు రిటైనింగ్ అలవెన్స్ ఇప్పించాలని వారు నీ ఎందుకు విధులకు తీసుకోలేదని, వారి భవితవ్యంపై భరోసా ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం పాలకొండ ఫ్యాక్టరీకి చేరుకుని తరలిస్తూ రైతులు వద్ద ట్రాన్స్పోర్ట్ చార్జీలని 800 రూపాయలు వరకు తగ్గిస్తూ 2800 రూపాయి చెల్లిస్తామని ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్ధాంతరంగా రైతులు మోసం చేస్తున్నారు సుమారుగా 400 మంది సభ్య రైతులకు ఇన్సూరెన్స్ చెల్లించవలసి ఉండగా నేటి కూడా చెల్లించకుండా యాజమాన్యం రైతులు పట్ల నిరంకుశ వైఖరి పరిస్థితి ఉందని అన్నారు.

## మత్స్యకారులకు ఇంజన్లు, అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు, మహిళలకు గ్యాస్ కనెక్షన్లు అందజేసిన నేతలు



**నక్కపల్లి, పతాకం న్యూస్:** హోం మంత్రి అనిత నివాసం వద్ద ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షమ పథకాల కింద లబ్ధిదారులకు సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మత్స్యకారులకు ఇంజన్లు, అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు, మహిళలకు గ్యాస్ కనెక్షన్లు అంద జేశారు. పాయకరావుపేట నియో జకవర్గ పరిధిలోని 8 గ్రామాలకు చెందిన మత్స్యకారులకు మొత్తం 38 ఇంజన్లను సబ్సిడీపై పంపిణీ చేశారు. అలాగే ఒక్కోటి రూ.14,000 విలువ గల 309 సెల్ ఫోన్లను అంగన్వాడీ టీచర్లకు అందజేశారు. సుమారు 200 మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ, "ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం" అనే సిద్ధాంతంతో టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మహిళలను అన్ని విధాలుగా ఆదుకునే ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమేనని అన్నారు. హెూం మంత్రి అనిత ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయని, గత ప్రభుత్వంలో 'నాడుఉనేడు' పేరుతో దోచుకున్నారని విమర్శించారు. ప్రజలను అన్ని విధాలుగా గత ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మంత్రి అనిత అనేక పోరాటాలు చేశారని, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా పాయకరావుపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో జగన్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మంత్రి అనిత సొంత నిధులతో ప్రోత్సాహకాలు అందించారని తెలిపారు. ఇటీవల డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులను మంత్రి ఆధ్వర్యంలో సత్కరించారని, రెండు రోజుల క్రితం పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ అందజేశారని పేర్కొన్నారు. మత్స్యకారులకు సబ్సిడీపై ఇంజన్లు,వివిధ పరికరాలు అందజేస్తున్నామని, కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వమని కొప్పిశెట్టి వెంకటేష్ స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వినోద్ రాజు మాట్లాడుతూ, మహిళలు వంట చేసేటప్పుడు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ స్టవ్, సిలిండర్ అందజేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులకు ఇంజన్లు, అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు, మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం ఎంతో సంతోషకరమని అన్నారు. మత్స్యకారుల తరఫున బొంది కాశీ విశ్వనాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో మత్స్యకారులకు ఎలాంటి పరికరాలు ఇవ్వలేదని అన్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు కురుందాసు నూకరాజు మాట్లాడుతూ, ఎన్టీ రామారావు మహిళలకు సమాన హక్కులు కల్పించారని గుర్తు చేశారు. మంత్రి అనిత కృషితో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని అన్నారు.

## చింతపల్లిలో చెత్త నుండి సంపద కేంద్రం ప్రారంభం



**చింతపల్లి, పతాకం న్యూస్:** చెత్త నుండి సంపద కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సీతామహాలక్ష్మ అన్నారు. అంజలి శనివారం పంచాయతీ కేంద్రంలో బుధవారం ఆ పంచాయతీ కార్యదర్శి కోన శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన చెత్త నుండి సంపద కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆ పంచాయతీ సర్పంచ్ పేట్ల రాజుబాబు, ఎంపీడీవో సీతామహాలక్ష్మ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ముందుగా చెత్త నుండి సంపద కేంద్రాన్ని సర్పంచ్ రాజబాబు, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు లతో కలిసి ఎంపీడీవో సీతామహాలక్ష్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్త నుండి సంపద కేంద్రాలు సంపదను సృష్టించడమే గాక, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు ప్రజల సహకారం అవసర. మన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, వీఆర్వో, సచివాలయ ఉద్యోగులు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజముద్రతో పట్టాల పంపిణీ కార్యక్రమం



**చింతపల్లి, పతాకం న్యూస్:** లోతుగట్ట పంచాయతీ సర్పంచ్ చింతల సునీల్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన కార్యక్రమం రైతు భూములకు రాజముద్రతో పట్టాల పంపిణీ కార్యక్రమం లోతుగడ్డ పంచాయతీ జంగంపాక గ్రామంల రైతులకు జనసేన పార్టీ నాయకులు మనోహర్ సునీల్ పాంగి బాబురావు కుందూరు వెంకట్రావు బిజెపి వంతల మహేష్. వైసిపి పార్టీ ప్రసాదు చేతులు మీదుగా రైతులకు పట్టాలు పంపిణీ దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు ఈ కార్యక్రమంలో హాజరైన వారు ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు గిరిజన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం రక్షణకు పోరాటం: సీఐటీయూ పిలుపు



**అరకులోయ, పతాకం న్యూస్:** గ్రామీణ ఉపాధి హామీ పథకం (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం – ఎంజీ ఎన్ఆర్ఈజీఏ)ను కాపాడుకోవడానికి పేదలు ఐక్యంగా కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్. నర్సింగరావు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు మార్పులు చేస్తూ కుట్రలు చేస్తోందని, భవిష్యత్తులో ఈ పథకం ఉండకపోవచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో వెనుకబడిన గిరిజనులకు ఈ పథకం ఆర్థిక సహాయం అందిస్తుందని, యూపీఏ ప్రభుత్వం సమయంలో వామపక్ష, కాంగ్రెస్ ఒత్తిడితో ఈ చట్టం తీసుకొచ్చారని నర్సింగరావు గుర్తుచేశారు.

కార్పొరేట్లు, ధనవంతులకు మేలు చేసే విధంగా కార్మిక చట్టాలను మార్చి, నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చినట్టే గ్రామీణ పేదలకు నష్టం కలిగేలా ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. గురువారం అరకువల్లీ మండలం పద్మపురం పంచాయతీలోని దొమ్మగూడ (దుమ్మగూడ) గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో కలిసి 60 మంది గిరిజన నిరుపేదలకు చలికాలం సాయంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు, మండల కార్యదర్శి జే. భగత్ రామ్, సీపీఎం మండల కార్యదర్శి కె. రామారావు, పంచాయతీ నాయకులు కె. దశరథ్, కె. ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## జడ్డంగిలో ఆరుగురిపై బైండోవర్ కేసులు



**రాజవొమ్మంగి, పతాకం న్యూస్:** పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో సారా ఎక్సైజ్ కేసులలో పాల్గొన్న ఆరుగురిని గుర్తించి వారిని బౌండ్ఓవర్ చేయడం జరిగిందని ఎస్సై చినబాబు తెలిపారు. అనంతరం వారిని రాజవొమ్మంగి ఎమ్ఈఎం కోర్టు ముందు హాజరు పరిచారు. భవిష్యత్తులో సారా లేదా ఎక్సైజ్ కేసులలో మళ్లీ పాల్గొంటే, నిర్ణయించిన బౌండ్ఓవర్ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని వారికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు. అక్రమ సారా తయారీ, రవాణా మరియు విక్రయాలపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ప్రజలకు స్పష్టంగా తెలిపారు.

## పేద గిరిజనులకు అండగా ఆదివాసి గిరిజన సంఘం ఉచిత సేవా కార్యక్రమం



**చింతపల్లి, పతాకం న్యూస్:** ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాలల్ అన్నారు, చింతపల్లి మండలం ఆంధ్ర కాశ్మీర్ కి పేరు పొందిన తాజంగి పంచాయితీ, వంత మామిడి గ్రామంలో కృష్ణ మెటర్నిటీ నర్సింగ్ హెూమ్ డాక్టర్, కమల తేజస్వి ప్రభంజనం వారి ఆర్థిక సహకారంతో, 60 దుప్పట్లు ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు, ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ప్రముఖ సంస్థలు సేవా సంఘాలు దుప్పట్లతోపాటు మెడకల్ క్యాంపులు కూడా నిర్వహించాలని ఆదివాసి గిరిజన సంఘం కోరుతుందని అన్నారు, ఆదివాసి గిరిజన సంఘం పోరాటలతో పాటు మెడికల్ క్యాంపులు కూడా సామాజిక దృపదంలో అన్నారు, గిరిజన చట్టాలు హక్కులు అమలు కోసం పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి, పాంగి, ధనుంజయ్ ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి, సాగిన చిరంజీవి, స్థానిక గిరిజనులు బోనంగి రామన్న పడాల్, పిట్టల పోతురాజు, బోనంగి, తెల్లన పడాల్, తిమ్మడ అప్పలనాయుడు మరియు వంతమామిడి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోడి పందేల శిబిరాలపై పోలీసుల దాడి..



**బుచ్చయ్యపేట, పతాకం న్యూస్:** మండలంలోని బంగారుమెట్ట గ్రామ శివారున కోడి పందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుచ్చయ్యపేట పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కోడి పందేలు ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 2,600 నగదు, రెండు కోళ్లను స్వాధీనం చేసుకున్నారని ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జూద కార్యకలాపాలకు పాల్పడినందుకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గ్రామ శివార్లలో అక్రమంగా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని ఎస్సై శ్రీనివాసరావు వెల్లడించారు.

## నిధులు విడుదలకాక.. నిలిచిపోయిన గ్రామ సచివాలయం నిర్మాణం



**వజ్రపుకొత్తూరు, పతాకం న్యూస్:** వజ్రపుకొత్తూరులోని గ్రామ సచివాలయం నిర్మాణం నిధులు విడుదల కాకపోవడంతో అర్ధాంతరంగా నిలిచిపోయింది. భవన నిర్మాణానికి సంబంధించి కాంట్రాక్టరు పనులు ఆలస్యం చేయడం నిధులు విడుదల కాలేదని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నాలుగేళ్లుగా పనులు పూర్తికా కుండా నిలిచిపోయాయి. అయితే ఇక్కడ సచివాలయం నిర్వహణకు మరో భవనం సదుపాయం లేకపోవడంతో సిబ్బంది సగం నిలిచిన భవనంలోనే విధులు నిర్వహిస్తున్నారు. అయితే ప్లాస్టింగ్‌లు కాకపోవడంతో వర్షాకాలంలో శ్లాబ్ నుంచి నీరుకారుతోందని సిబ్బంది చెబుతున్నారు. వజ్రపుకొత్తూరు, కిడిసింగి, శారధాపురం పంచాయతీలు వజ్రపుకొత్తూరు గ్రామ సచివాలయం పరిధిలో ఉన్నాయి. మండల కేంద్రంలోని సచివాలయం కావడంతో నిత్యం ప్రజలు ఇక్కడకు పలు పనులపై వస్తుంటారు. అయితే భవనం పూర్తికాకపోవడం, సౌకర్యాలు లేకపోవడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కాగా ప్రభుత్వం నిధులు విడుదలచేసిన వెంటనే మిగతా పనులు పూర్తిచేస్తామని పీఆర్ డీఈ ఎ.రవిబాబు చెప్పారు. గతంలో కాంట్రాక్టరు నిర్లక్ష్యం వల్ల పనుల ఆలస్యమయ్యాయని తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాతృ భాష మాధ్యమంలో బోధన కొనసాగించాలి



**చింతపల్లి, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ డీటీఎఫ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో 2026 జనవరి 10వ తేదీ శనివారం విజయవాడలో నిర్వహించనున్న ఉపాధ్యాయ ఆత్మగౌరవ ధర్నాను విజయవంతం చేయాలని ఏఎస్ఆర్ జిల్లా డీటీఎఫ్ అధ్యక్షులు గురుదొరతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. దేముడు ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు చింతపల్లి మండలంలోని స్థానిక గిరిజన భవన ఆవరణలో ఉపాధ్యాయ ఆత్మగౌరవ ధర్నా పోస్టర్‌ను డీటీఎఫ్ నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా, మండల నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ముఖ్యంగా షెడ్యూల్ ప్రాంతాల్లో ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి రద్దు చేసిన జీవో నెంబర్ఉ3 వల్ల గిరిజన ప్రాంతాల విద్యా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రద్దు చేసిన జీవోఉ3కు సమానమైన చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మాతృభాష మాధ్యమంలో బోధన కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మరో ప్రధాన డిమాండ్‌గా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవం, హక్కులు, విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం చేపట్టిన ఈ ధర్నాకు రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని డీటీఎఫ్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి న్యాయమైన డిమాండ్లను సాధిస్తామని వారు స్పష్టం చేశారు.

## మ్యాంగో జ్యూస్ కంటెయినర్ బోల్తా



**శ్రీ సత్యసాయి జిల్లా, పతాకం న్యూస్:** బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు మ్యాంగోజ్యూస్ డ్రమ్ములతో వెళుతున్న కంటెయినర్ లారీ ప్రమాదానికి గురైంది. శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలంలోని కోడూరుతోపు వద్ద 44వ జాతీయ రహదారిపై తెల్లవారుజామున బోల్తా పడింది. డ్రమ్ములు కిందపడి అందులో ఉన్న జ్యూస్ మొత్తం రోడ్డు పాలైంది. కోడూరు తోపులోని కుషావతి నది బ్రిడ్జిపై ఉన్న స్పీడ్ బ్రేకర్లను గమనించకుండా లారీని డ్రైవర్ అతివేగంగా నడపడమే ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. స్పీడ్ బేకర్ల వద్ద సడన్ బ్రేక్ వేయడంతో లారీలో ఉన్న జ్యూస్ డ్రమ్ములన్నీ కంటెయినర్ క్యాబిన్‌పై పడ్డాయి. దీంతో క్యాబిన్ అమాంతం కిందికి కుంగిపోయింది. డ్రైవర్ సురక్షతంగా బయటపడ్డాడు. పోలీసులు వెంటనే అక్కడికిచేరుకొని కంటెయినర్‌ను పక్కకు తొలగించారు.ప్రమాదంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. రోడ్డుపై జ్యూస్ కారణంగా ద్విచక్రవాహనదారులు జారిపడ్డారు. దీంతో పోలీసులు స్థానికులతో కలిసి ట్యాంకర్లతో నీటిని తీసుకువచ్చి రోడ్డును శుభ్రం చేసి కాస్త మెరుగుపరిచారు.

## రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు




**గుమ్మలక్ష్మీపురం, పతాకం న్యూస్:** కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ రాజము ద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తోందని ప్రభుత్వ విప్ జగదీశ్వరి అన్నారు. ఇరిడిలో 11 మంది గిరిజన రైతుల కు ఆమె పట్టాదారు పాస్ పుస్తకాలను పంపి ణీ చేశారు. అనంతరం జగదీశ్వరి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాధాన్యమిస్తున్నారు. కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ కళావతి, తహసీల్దార్ శేఖరం, టీడీపీ నాయకులు వెంపటాపు భారతి, బిడ్డిక పద్మ, రామకృష్ణ, అప్పల స్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే.. తోలుఖర్జ గ్రామంలో రీసర్వే పూర్తి చేసుకున్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వ విప్ జగదీశ్వరి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేఖరం, తోటపల్లి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరిక జానకి, బీజేపీ మండల కన్వీనర్ కద్రక అప్పలస్వామి, యూనిట్ ఇన్‌చార్జి బిడ్డిక కొండలరావు, నాయకులు రామకృష్ణ, హితీష్‌కుమార్, మనోహర్, కేశవ, సుధ, ధర్మారావు, కాంతారావు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో లోపాలుంటే రికవరీ చేస్తాం



**విజయనగరం, పతాకం న్యూస్:** ఉపాధి నిధులతో చేపడుతున్న పనుల్లో లోపాలు ఉంటే రికవరీలు తప్పవని కేంద్ర జలశక్తి అభియాన్ నోడల్ అధికారి వి.సుగుణాకరరావు హెచ్చరించారు. గరుగుబిల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఫాంపాండ్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయితీల్లో గతేడాది చేపట్టిన పనులకు పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు అందిస్తామన్నారు. నిర్మాణాల్లో తేడాలుంటే బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. కాగా పంచాయతీల పరిధిలో రైతులకు ఉపయోగపడే పనులకు ప్రాధా న్యం ఇవ్వాలని, జల సంరక్షణ పనులపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. నూతన చట్టంలో భాగంగా గ్రామసభల ఆమోదం మేరకు ఉపాధి పనులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పరిశీలనలో పార్వతీపురం, సీతంపేట క్లస్టర్ ఏపీడీలు టి.తివిక్రమరావు, జి.శ్రీహరిరావు, ఎంపీడీవో జి.పైడితల్లి, ఏపీవో ఎం.ఈశ్వరమ్మ, ఇంజనీర్ డి.తేజేశ్వరరావు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఆర్డీవో విచారణ

**పాడేరు, పతాకం న్యూస్:** జిల్లాలోని పెదబయలు మండలం మారుమూల ఇంజెరి గ్రామ పంచాయతీకి ప్రభుత్వం విడుదల చేసిన నిధుల దుర్వినియోగంపై ఆర్డీవో ఎంవీఎస్.లోకేశ్వరరావు విచారణ చేపట్టారు. ఇంజెరి పంచాయతీకి మంజూరైన నిధులు దుర్వినియోగం చేసినట్టు ఇటీవల పలువురు ఇంజెరి వాసులు కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని కలెక్టర్ దినేశ్‌కుమార్.. ఆర్డీవో లోకేశ్వరరావును ఆదేశించారు. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టారు. 2022 నుంచి 2024 వరకు మంజూరైన నిధులు, వ్యయం చేసిన నిధులకు సంబంధించిన రికార్డులు, పలు అభివృద్ధి పనులు చేసిన ఎం.బుక్‌లు అందుబాటులో లేవని విచారణలో గుర్తించారు. ఈ క్రమంలో ఇంజెరి పంచాయతీకి ప్రభుత్వం నుంచి విడుదలైన మొత్తం నిధులకు సంబంధించిన రికార్డులను తమకు సమర్పించాలని, అప్పట్లో పనులు చేపట్టిన ఇంజనీర్లు సైతం తదుపరి విచారణకు హాజరుకావాలని ఆర్డీవో ఆదేశించారు. పంచాయతీ నిధుల దుర్వినియోగం జరిగినట్టుగా నిర్ధారణ అయితే సంబంధిత అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆర్డీవో హెచ్చరించారు.

# జాతీయ రహదారి నిర్మాణంలో చరిత్ర సృష్టించిన ఏపీ



**అమరావతి, పతాకం న్యూస్:** రాష్ట్రంలో జాతీయ రహదారి నిర్మాణంలో గిన్నిస్ వరల్డ్ రికార్డులు సృష్టించడం దేశానికి గర్వకారణమని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్‌పై ఎన్‌హెచ్ఏఐ, రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా 24 గంటల్లోనే 28.95 లైన్ కిలోమీటర్లు, 10,675 మెట్రిక్ టన్నుల బిటుమినస్ కాంక్రీట్ నిరంతరంగా వేసి 2 గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించారని ప్రశంసించారు. ఈ ఘనత దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై భారత ప్రభుత్వ దృక్పథానికి నిదర్శనమని సీఎం అన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి నాయకత్వంలో జాతీయ రహదారుల అభివృద్ధికి లభిస్తున్న ప్రాధాన్యత, ఇంజినీర్లు, కార్మికులు, ఫీల్డ్ టీమ్స్ అంకితభావానికి ఇది స్పష్టమైన ఉదాహరణ అని చెప్పారు. అత్యున్నత ఎన్‌హెచ్ఏఐ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఈ పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. జనవరి 11, 2026 నాటికి ఈ కారిడార్‌లోని ప్యాకేజీలు 2&3పై మరిన్ని గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. "ఇండియా నిర్మిస్తోంది ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తోంది" అని సీఎం చంద్రబాబు చెప్పారు.

కాగా ఈ గ్రీన్? ఫీల్డ్ హైవేలో 7 రోజుల పాటు నిర్విరామంగా రాత్రి, పగలు తేడా లేకుండా పని చేశారు. ఏకంగా 26 కిలోమీటర్ల మేర 6 వరుసలలో తారురోడ్డు పూర్తి చేశారు. శ్రీసత్యసాయి జిల్లాలోని కోడూరు క్రాస్ నుంచి బాపట్ల జిల్లా ముప్పవరం వరకు హైవే నిర్మాణం చేపడుతున్నారు. బెంగళూరు, కడప, విజయవాడ మీదుగా 6 వరుసలతో యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం జరిగింది. హైవేకు రికార్డు స్థాయిలో తారు రోడ్డు పనులు చేసేందుకు రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ అనే కాంట్రాక్టర్ సంస్థ సన్నద్ధమైంది.

శ్రీసత్యసాయి జిల్లా పరిధిలో ఓబులదేవర చెరువు మండలంలోని సాతర్లపల్లి సమీపం నుంచి ములకవేముల క్రాస్ సమీపం వరకు 26 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణాన్ని ఈనెల 5న ఉదయం ప్రారంభించారు. దీన్ని 11వ తేదీ నాటికి పూర్తి చేసి రికార్డు సృష్టించాలని కాంట్రాక్టర్ సంస్థ లక్ష్యం పెట్టుకుంది.

ఇరువైపులా మూడేసి వరుసల చొప్పున మొత్తం 6 వరుసలతో ఈ హైవేని నిర్మించారు. 29.5వ కి.మీ. నుంచి 55.5వ కి.మీ. వరకు (26కి.మీ.) ఒకవైపు 3 వరుసలతో తారు రోడ్డు వేస్తారు. మళ్లీ రెండోవైపు కూడా అంతే దూరం 3 వరుసలతో నిర్మిస్తారు.

మొత్తంగా మూడేసి వరుసలతో ఇరువైపులా కలిపి 52 కి.మీ. మేర రోడ్డు నిర్మిస్తారు. సెన్సర్ పేవర్ రోడ్డు వేస్తుంటే వెనుక రోలింగ్ చేసేందుకు 4 రోలర్లు సిద్ధం చేశారు. అవసరమైన బిటుమిన్ సరఫరా కోసం 5 హాట్‌మిక్స్ ప్లాంట్లను అందుబాటులో ఉంచారు. ఈ ప్లాంట్ల నుంచి నిరంతరం బిటుమిన్‌ను తరలించేందుకు 100 టిప్పర్లను కూడా రెడీ చేశారు.

కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులు, నేషనల్ హైవే అధికారులు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధుల సమక్షంలో ఈ పనులు ఆరంభించారు. ఈ నెల 11వ తేదీ నాటికి నిర్మాణం పూర్తి అయ్యాక 12న హైవే వద్ద జరిగే కార్యక్రమంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పాల్గొననున్నారు. ఆయన చేతుల మీదుగా గిన్నిస్ రికార్డు అందుకోనున్నట్లు రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రతినిధులు తెలిపారు.

# ఇంకా ముంపు గ్రామంలోనే కొటికిపెంట వాసులు

**పాచిపెంట, పతాకం న్యూస్:** పెద్దగెడ్డ ప్రాజెక్టు పరిధిలోని ఓ నిర్వాసితుల కాలనీ నిర్మాణానికి నోచుకోవడం లేదు. ఏళ్లు గడుస్తున్నా.. దీనిపై పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో ముంపు గ్రామంలోనే కొటికిపెంట వాసులు ఉండాల్సి వస్తోంది. వాస్తవంగా పెద్దగెడ్డ జలాశయానికి వంద మీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాలను ముంపు గ్రామాలుగా గుర్తించారు. వాటిలో కోడికాళ్లవలస, కేసలి, కొటికిపెంట ఉన్నాయి. కోడికాళ్లవలస, కేసలి వాసుల కోసం నిర్వాసిత కాలనీ నిర్మించారు. కోడికాళ్లవలసకు సంబంధించి దాదాపు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇక్కడ నిర్వాసితులు ఉంటున్నారు. కేసలికి సంబంధించి అతికొద్దిమంది మాత్రమే గృహ నిర్మాణాలు చేపట్టారు. ఇక కొటికిపెంట విషయానికొస్తే..283 కుటుంబాల పునరావాసం నిమిత్తం జలాశయం సమీపంలో సుమారు 25 ఎకరాల ప్రభుత్వ స్థలం కొనుగోలు చేసి సిమెంటు రోడ్లు నిర్మించారు. అప్పట్లో ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 50 వేలు చొప్పున మంజూరు చేశారు. అయితే ఈ నిధులు సరిపోవని నిర్వాసితులు తెలిపారు. గృహ నిర్మాణాలకు నిధులు పెంచాలని పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. కాలయాపన జరిగిందే తప్ప నిధులు పెంచలేదు. దీంతో కొటికిపెంట నిర్వాసితుల ఇళ్ల నిర్మాణం జరగలేదు. కాలనీ ఏర్పాటు కాకపోవడంతో ఆ ప్రాంతవాసులు ఇంకా ముంపు గ్రామంలోనే ఉంటున్నారు. వాస్తవంగా ప్రాజెక్టు నిర్మాణానికి ముందే నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి. కానీ ఇక్కడలా జరగలేదు. సుమారు 19 ఏళ్లు గడుస్తున్నా నేటికీ పునరావాసం కల్పించకపోవడంతో నిర్వాసితులు పెదవి విరుస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తుండడంతో కొంతమంది నిర్వాసితులు వాటికోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతి నిధులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



## వీధి కుక్కల వివాదంపై

# సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..


**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్క ల దాడులు, కుక్క కాటు సంఘటనలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు (ూబజూతీవఎవ జశీబతీ) ఈరోజు (గురువారం) మరోసారి విచారించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. వీధి కుక్కల బెడదపై చర్చ జరుగుతున్న సమయంలో ధర్మాసనం స్పందిస్తూ.. 'కుక్కలతో ఇన్ని బాధలు ఉన్నప్పుడు వాటిని ఎందుకు పెంచుకుంటున్నారు?. వాటి బదులు పిల్లుల(జ్ఞ్ం)ను పెంచుకోండి. కనీసం అవి ఎవరిపై దాడి చేయవు కదా' అని చమత్కరించింది. ఇంట్లో ఎలుకలను నియంత్రించడంలో పిల్లులు సహాయపడతాయని కోర్టు పేర్కొంది. వీధి కుక్కలకు ఆహారం పెట్టే వాళ్లు.. వాటి వల్ల ప్రమాదాలు ఎదుర్కొంటున్న సాధారణ ప్రజల మధ్య జరుగుతున్న వాదనలను వింటున్న సందర్భంలో ధర్మాసనం ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కుక్కల మూడ్ ఎప్పుడు ఎలా ఉంటుందో ఎవరికీ తెలియదు. అవి ఎప్పుడు దాడి చేస్తాయో ఎవరూ ఊహించలేరని కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. కుక్క కాటు బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. రేబీస్ వల్ల ప్రాణాలకు ముప్పు ఉందని కోర్టు అభిప్రాయపడింది. వీధి కుక్కలపై ప్రేమ ఉండొచ్చు.. కానీ వాటి వల్ల మనుషులకు ప్రమాదం ఉండకూడదు స్పష్టం చేసింది. కుక్కలు భయపడే మనిషి వాసనను పసిగట్టగలవు, ఆ విషయాన్ని గ్రహించినప్పుడు వాళ్లపై దాడి చేస్తుంది. ఇది వ్యక్తిగత



అనుభవం నుంచి మాట్లాడుతున్నామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వీధి కుక్కల నుంచి ప్రజలకు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు, ఆసుపత్రులకు వచ్చే రోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని కోర్టు పేర్కొంది. పాఠశాలలు, కోర్టు ప్రాంగణాలు, హాస్పిటల్స్, ఎక్కువగా జనసంచారం ఉన్న ప్రదేశాలను కుక్కలు లేని ప్రాంతంగా మార్చాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించింది.

# ఈ లక్షణాలు ఉంటే.. 'ఫ్యాటీ లివర్' కావచ్చు!

బీపీ, షుగర్ మాదిరిగానే ఫ్యాటీ లివర్ డిసీజ్ కూడా ఈ మధ్యకాలంలో ఎక్కువగా వినిపిస్తోంది. కదలికలు లేని జీవనశైలి, ఆహార అలవాట్లు, ఒబెసిటీ, అధిక మోతాదులో మద్యం తీసుకోవడం వంటివి ఈ సమస్యకు ప్రధాన కారకలుగా నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అనేది నిశ్శబ్దంగా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందంటున్నారు. ఈ క్రమంలో ఫ్యాటీ లివర్ వ్యాధిని సూచించే హెచ్చరిక సంకేతాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం! ప్రస్తుతం యువకులలో కూడా ఫ్యాటీ లివర్ వ్యాధి సర్వసాధారణంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 25-38% మంది పెద్దలకు నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ ఉన్నట్లు పలు నివేదికల్లో వెల్లడైంది. ఫ్యాటీ లివర్ సమస్య తీవ్రమై సిర్రోసిస్‌గా మారే అవకాశం ఉందని తెలిపారు. ఈ పరిస్థితి మరీ తీవ్రమైతే లివర్ ట్రాన్స్‌ప్లాంట్ కూడా అవసరం కావచ్చని సూచిస్తున్నారు. అయితే, ఈ వ్యాధిని ముందుగా గుర్తిస్తే దానిని నివారించవచ్చని లేదా పరిస్థితిని మెరుగుపరచవచ్చని సలహా ఇస్తున్నారు.



ఫ్యాటీ లివర్ వ్యాధికి సంబంధించిన మొదటి సంకేతాల్లో అకస్మాత్తుగా లేదా కారణం లేకుండా బరువు పెరగడం ఒకటి. ముఖ్యంగా పొట్ట చుట్టూ కొవ్వు పెరిగితే అది ఫ్యాటీ లివర్ వ్యాధికి మొదటి సంకేతం కావచ్చని నిపుణులు చెబుతున్నారు. కాలేయంలో అధికంగా కొవ్వు చేరడం ఊబకాయం, మధ్యభాగంలో కొవ్వు పెరగడంతో ముడిపడి ఉందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది.

తీవ్రమైన అలసట లేదా బలహీనత అనేది ఫ్యాటీ లివర్ వ్యాధి సంకేతమని అధ్యయనంలో పేర్కొంది. మీరు తగినంత విశ్రాంతి తీసుకున్నప్పటికీ నిరంతర అలసటగా ఉంటే, అది కాలేయ పనితీరులో లోపానికి సంకేతం కావచ్చని చెబుతున్నారు. శక్తి జీవక్రియలో కాలేయం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, కాబట్టి అది సరిగ్గా పనిచేయనప్పుడు, శరీరంలో శక్తి స్థాయిలు తక్కువగా ఉండవచ్చని తెలిపారు. కాలేయం ఉన్న ప్రాంతంలో నొప్పి, వాపు రావడం కూడా ఒక ముఖ్యమైన సంకేతమని పేర్కొన్నారు. పొట్ట పైభాగాన కుడివైపు నొప్పి, వాపు ఫ్యాటీ లివర్ వ్యాధిని సూచించవచ్చని తెలిపారు. ఈ నొప్పి కాలేయంలో కొవ్వు చేరడం వల్ల వచ్చే మంట లేదా వాపు కారణంగా ఉండవచ్చని వివరించారు. మూత్రం లేదా మలంలో ఏవైనా మార్పులు వస్తే వాటిని నిర్లక్ష్యం చేయకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో ముదురు రంగు మూత్రం, పాలిపోయిన మలం కాలేయ పనితీరులో లోపానికి సంకేతాలని తెలిపారు. ఇది కాలేయ పనితీరు లోపం వల్ల పైత్యరసం ఉత్పత్తి లేదా ప్రవాహంలో లోపం కారణంగా సంభవిస్తుందని, ఇది తరచుగా ఫ్యాటీ లివర్ వ్యాధితో ముడిపడి ఉంటుందని సూచిస్తున్నారు.చర్మం, కళ్లు పసుపు రంగులోకి మారడం అనేది ఫ్యాటీ లివర్ వ్యాధికి సంకేతమని అధ్యయనంలో పేర్కొంది. శరీరంలో బిలిరుబిన్ పేరుకుపోయినప్పుడు చర్మం లేదా కళ్లు పసుపు రంగులోకి మారతాయని పేర్కొన్నారు


షుగర్ టెస్ట్‌లో చక్కెర, ఇన్సులిన్ నిరోధకత ఉన్నట్లు తేలితే, కాలేయ పనితీరును కూడా తనిఖీ చేసుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. ఫ్యాటీ లివర్ వ్యాధి ఉన్నవారిలో ఇన్సులిన్ నిరోధకతతో కూడిన అధిక రక్త స్థాయిలు సాధారణంగా కనిపిస్తాయని, ఇది కాలక్రమేణా టైప్ 2 మధుమేహం, మెటబోలిక్ సిండ్రోమ్ వచ్చే ప్రమాదాన్ని కూడా పెంచుతుందని హెచ్చరిస్తున్నారు. రక్తంలో కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ వంటి అధిక స్థాయిలో కొవ్వులు ఉంటాయని ఎవసశ్రీఐఅవజూశ్రీబం అధ్యయనంలో పేర్కొంది. కాబట్టి, రక్త పరీక్షలో కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ అధికంగా ఉన్నట్లు తేలితే కాలేయ పనితీరును కూడా తనిఖీ చేసుకోవాలని సూచిస్తున్నారు.

చిన్న దెబ్బలకే సులభంగా గాయాలు అవడం లేదా ముక్కు నుంచి తరచుగా రక్తం కారడం వంటివి ఫ్యాటీ లివర్ వ్యాధికి సంకేతాలని నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్యలు కాలేయం రక్తం గడ్డకట్టడానికి అవసరమైన ప్రోటీన్లను ఉత్పత్తి చేయలేకపోవడాన్ని సూచిస్తుందని తెలిపారు.

# చిన్న వయస్సులో జుట్టు తెల్లబడుతుందా?

చిన్నవయస్సులో తెల్లబడిన జుట్టును తిరిగి నల్లగా మార్చవచ్చా అనే ప్రశ్న చాలామందికి ఉంటుంది. కొన్ని ఆయుర్వేద చిట్కాలు.. జుట్టును నల్లగా మార్చడానికి సహాయపడుతుంది. అవేంటో ఈ స్టోరీలో చూసేయండి. వయస్సు మీదపడిన తర్వాత జుట్టు తెల్లబడటం సహజం. అయితే, ఈ మధ్య కాలం కొంతమందిలో వయస్సుతో సంబంధం లేకుండానే జుట్టు తెల్లబడుతోంది. జన్యులోపం, అధిక ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత, పోషకాల లోపం, ఆరోగ్య సమస్యలు, ఎండలో ఎక్కువగా తిరగడం వంటి కారణాల వల్ల.. చిన్నవయస్సులోనే జుట్టు నెరిసిపోతుంది. చిన్నపిల్లల్లోనూ జుట్టు తెల్లబడటం మనం చూస్తున్నాం. ఈ సమస్యను నివారించడానికి సహాయపడే ఆయుర్వేద చిట్కాల గురించి ఈ స్టోరీలో చూద్దాం.? ఆయుర్వేదం ప్రకారం, వాత, పిత్త, కఫ దోషాలు.. జుట్టు తెల్లగా మారడానికి కారణం అవుతాయి. చిన్న వయస్సులో జుట్టు తెల్లబడటానికి.. ప్రజాక పిత్తదోషం ఓ కారణం. ది జుట్టులో మెలనిన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది, చిన్న వయస్సులోనే జుట్టు తెల్లబడుతోంది. కొంతమందికి జన్యుపరమైన కారణాల వల్ల కూడా.. చిన్నవయస్సులోనే జుట్టు తెల్లగా మారుతుంది. రక్తహీనత, యూవీ కిరణాల ప్రభావానికి ఎక్కువసేపు గురికావడం, జుట్టుపై కఠినమైన రసాయనాలను ఉపయోగించడం వంటి కారణాల వల్ల.. చిన్నతనంలో జుట్టు నెరుస్తుంది. జుట్టు నల్లగా మారే చికిత్సలు నేడు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే అవి దుష్ప్రభావాలు, ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. మీరు సురక్షత మార్గం కోసం చూస్తుంటే.. కొన్ని సహజమైన చిట్కాలు సహాయపడతాయి. వీటిని పూర్తిగా నిరోధించలేం. కానీ, తెల్లజుట్టు పోతుంది. జుట్టు డ్యామేజ్ రివర్స్ అవుతుంది. రెండు టీస్పూన్ల నిమ్మరసం, బాదం నూనె 6 టీస్పూన్లు మిక్స్ చేసి.. జుట్టుకు అప్లై చేయాలి. దీన్ని స్కాల్ప్, హెయిర్ రూట్స్ మొత్తం అప్లై చేసి మీ వేళ్లతో మృదువుగా మసాజ్ చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఉంచి మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. తెల్లజుట్టు క్రమక్రమంగా మాయం అవుతుంది.? ఒక కప్పు కొబ్బరి నూనెలో 1 కప్పు కరివేపాకు వేసి చిన్నమంట మీద నూనె రంగు మారేవరకూ మరిగించండి. తర్వాత ఇది చల్లారిన తర్వాత మాడుకు, జుట్టుకు అప్లై చేయండి, ఆ తర్వాత సున్నితంగా మాడును మసాజ్ చేయండి. వారానికి రెండు సార్లు ఇలా చేస్తే.. జుట్టు నెరవడం ఆలస్యం అవుతుంది. కొబ్బరి నూనె జుట్టుకు తేమనందిస్తుంది, కరివేపాకు జుట్టును నల్లగా మారుస్తుంది, జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. మూడు టేబుల్‌స్పూన్‌ల కొబ్బరి నూనెలో ఐదారు ఉసిరి ముక్కలు వేయండి. ఈ మిశ్రమాన్ని స్టవ్‌పై మరిగించండి. దించాక స్పూన్ మెంతిపొడి వేసి, చల్లారనివ్వాలి. నిద్రపోయే ముందు జుట్టు తెల్లగా ఉన్న చోట దీనిని రాసుకోండి. రాత్రంతా ఉంచి ఉదయం గాఢత తక్కువున్న షాంపూతో శుభ్రం చేస్తే సరి. ఉసిరికాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది వెంట్రుకలను తెల్లగా మారకుండా చేస్తుంది.

మెంతి గింజల్లో కురులకు పోషకాలను అందించే యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నందున జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. కప్పు నీటిని మరిగించి.. అందులో ఒక స్పూన్ కాఫీ పొడి కలపండి. దీన్ని చల్లార్చి గోరింటాకు పొడి కలిపి పేస్ట్‌లా తయారుచేసి గంట నానబెట్టండి. తర్వాత మీకు నచ్చిన హెయిర్ ఆయిల్‌ను జుట్టుకు రాసి, ఈ మిశ్రమాన్ని పూతలా వేయండి. గంట తర్వాత తలస్నానం చేయండి. ఇది సహజ కండిషనర్‌గా పోషణ అందిస్తూనే రంగుగానూ పని చేస్తుంది.



# సర్కారు బడిలో ఏఐ పాఠాలు



**తిరుపతి, పతాకం న్యూస్:** చేతుల్లో ట్యాబులు. టేబుల్‌పై నోట్సు. ఒకవైపు వింటూ.. మరోవైపు విన్నది, నేర్చుకున్నది రాసుకుంటున్నారు. అర్థం కాకుంటే మరోసారి వెనక్కి వెళ్లి చూస్తున్నారు. ఇలా వీడియో.. ప్రశ్న.. విశ్లేషణ.. పునఃబోధన- విధానంలో ఏఐ అనుసంధానంతో రూపొందిన పాఠాలను నేర్చుకుంటున్నారు ప్రభుత్వ బడిలోని విద్యార్థులు. విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం.. పాల్ ల్యాబ్స్‌ను విస్తృతం చేస్తోంది. తరగతి గదిలో విద్యార్థులందరూ ఒకే సామర్థ్యాన్ని కలిగి ఉండరు. కొందరికి పాఠం ఒక్కసారి చెబితే అర్థమవుతుంది. మరికొందరికి మరిన్ని ఉదాహరణలు కావాలి. ఈ వ్యత్యాసాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షభియాన్ ద్వారా పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ (పాల్) విధానాన్ని ప్రవేశపెట్టింది. పాల్‌ల్యాబ్ అంటే.. ఓ ప్రయోగ శాల. ఇదొక డిజిటల్ అభ్యాస వేదిక. ఇక్కడ విద్యార్థుల చేతిలో ట్యాబ్‌లు మాత్రమే ఉంటాయి. ఇంటర్నెట్‌కు అనుసంధానించబడి, ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారితంగా ఈ ట్యాబ్‌లు పనిచేస్తాయి. ఈ విధానంలో విద్యార్థి తన సామర్థ్యం మేరకు, తన సొంత వేగంతో పాఠాలు నేర్చుకునేందుకు అవకాశం ఉంటుంది. ప్రతీ విద్యార్థి అవసరాలకు తగినట్టుగా, తాను అర్థం చేసుకోగలిన స్థాయిలో ఏఐ విద్యార్థులకు వినూత్నంగా బోధిస్తుంది. ప్రతి విద్యార్థికీ ఒక్కో ఉపాధ్యాయుడు అన్న విధంగా ఈ విధానం ఉంటుంది. ఇందులో నేర్చుకోవడమంటే కేవలం చదవడమే కాకుండా ఆయా పాఠాలకు సంబంధించి ఏఐ రూపొందించిన వీడియోలను చూస్తూ... దృశ్య సహితంగా నేర్చుకోవడం. దీనిపట్ల విద్యార్థులు ఆసక్తిని కనబరుస్తున్నారని ఉపాధ్యాయులు చెబుతున్నారు. పాల్ ల్యాబ్ విధానంలో విద్యార్థి ట్యాబ్‌లో వీడియో పాఠాన్ని వీక్షస్తాడు. అదే పాఠానికి సంబంధించి వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తాడు. ఆ సమాధానాలను ఏఐ విశ్లేషిస్తుంది. ఏమేరకు విద్యార్థి పాఠాన్ని అర్థం చేసుకున్నాడు. ఏ అంశాన్ని అర్థం చేసుకోలేకపోయాడు అన్న విషయాలను ఏఐ విశ్లేషిస్తుంది. విద్యార్థి అర్థం చేసుకోలేకపోయిన అంశాలను మరింత సరళంగా అర్థమయ్యేలా తదుపరి వీడియోను విద్యార్థికి చూపుతుంది. ఈ విధంగా వీడియో- ప్రశ్న- విశ్లేషణ- పునః బోధన.. అనే విధానం కొనసాగుతుంది. విద్యార్థి బాగా అర్థంచేసుకుని సరైన విధంగా సమాధానాలిస్తే పాఠాన్ని తదుపరి కఠిన స్థాయికి తీసుకెళ్తుంది. వీటిన్నింటినీ పరిశీలించి విద్యార్థి స్థాయిని ఉపాధ్యాయుడు అవగాహన చేసుకునేందుకు, తద్వారా తగినవిధంగా విద్యార్థిపై శ్రద్ధ పెట్టేందుకు అవకాశం కలుగుతుంది.

తరగతి గదిలో విద్యార్థులకు వారి అవగాహన స్థాయినిబట్టి బోధన ఉంటుంది. క్లాసులో అందరికీ ఒకే పద్ధతిలో చెప్పడంవల్ల గ్రాహణ శక్తి తక్కువ ఉన్న పిల్లలకు అర్థం కాకపోవచ్చు. కానీ పాల్ విధానంలో వెనుకబడిన విద్యార్థుల స్థాయికి తగినట్టుగా బోధన ఉండటంవల్ల ఆరికి వరంలా నిలుస్తోంది. పాల్‌ల్యాబ్స్ మంచి ఫలితాలను ఇస్తున్నాయని జిల్లా పాల్‌ల్యాబ్ ఇన్‌చార్జి డాక్టర్ సుధాకర్‌నాయుడు చెప్పారు. జిల్లాలో 6 నుంచి 9 తరగతుల విద్యార్థులకు గణితం, తెలుగు, ఆంగ్లం సబ్జెక్టుల్లో పాల్ విధానాన్ని అమలు చేస్తున్నారు. 100 రెసిడెన్షియల్, మోడల్, ట్రైబర్ వెల్ఫేర్, కేజీబీవీ, పీఎంశ్రీ, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పాల్ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేశారు. ల్యాబ్ ఏర్పాటు, పవర్ ఛార్జింగ్ యూనిట్లకు ఒక్కో పాఠశాలకు రూ. 22,500 వరకు ప్రభుత్వం మంజూరు చేసింది. విద్యార్థుల సంఖ్యనుబట్టి ఒక్కో పాఠశాలకు 30 నుంచి 150 ట్యాబ్‌లు ఇచ్చారు. ఈవారంలో వివిధ పాఠశాలలకు మొత్తం 200 ట్యాబ్‌లను అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ ట్యాబ్‌లను ఆఫ్‌లైన్‌లోనూ వినియోగించుకోవచ్చు. దీంతో ఇంటర్నెట్ సమస్య ఉన్న ప్రాంతాల్లోనూ విద్యార్థుల అభ్యసనం నిలకడగా కొనసాగుతోంది. ఇలా ప్రతీ విద్యార్థి అభస్యసన, సామర్థ్యాల డేటా జిల్లా, రాష్ట్ర స్థాయి కార్యాలయాలకు చేరుతోంది.

## కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలతో రైతులకు సంపూర్ణ హక్కులు : శ్రావణ్ కుమార్



**హుకుంపేట, పతాకం న్యూస్:** కూటమి ప్రభుత్వ పాలనలో రెవెన్యూ వ్యవస్థలో విస్తృత సంస్కరణలు తీసుకువచ్చి ప్రజలకు తమ భూములపై సంపూర్ణ భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. హుకుంపేట మండలం సుకూరు పంచాయతీ బిరిసింగి గ్రామంలో నిర్వహించిన "మన భూమి ఉ మన హక్కు" కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న రెవెన్యూ సంస్కరణలు, రీ-సర్వే ప్రక్రియ, కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై విస్తృతంగా వివరించారు. ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. రీ-సర్వే పూర్తైన 7,200 గ్రామాల్లోని 23 లక్షల మందికి ఈ నెల 9వ తేదీ వరకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ చర్యతో రైతులు, భూస్వాములకు వారి ఆస్తులపై నమ్మకం మరింత బలపడిందన్నారు. గత ప్రభుత్వం ప్రజల ఆస్తులపై రాజకీయ నేతల ఫొటోలు ముద్రించిందని విమర్శించిన ఆయన, ప్రజల ఆస్తులపై రాజకీయ బొమ్మలు ఉండకూడదనే ఉద్దేశ్యంతోనే కొత్త పాస్ పుస్తకాలు రూపొందించామని స్పష్టం చేశారు. ఇది ప్రజల ఆస్తి హక్కులను గౌరవించే ప్రభుత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. రీ-సర్వేఉ1.0 వల్ల ఏర్పడిన భూ వివాదాలను పరిష్కరించేందుకు గ్రామ సభల ద్వారా 6,688 గ్రామాల్లో 2,79,712 అర్జీలను 100 శాతం పరిష్కరించామని, రైతులకు భారం కాకుండా జాయింట్ ఎల్పీఎమ్ సబ్ డివిజన్ ఫీజును కూడా మాఫీ చేశామని తెలిపారు. భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకుండా రైతులను భాగస్వాములుగా చేసుకుని రీ-సర్వేఉ2.0ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని, ఇప్పటికే రెండు దశల్లో 1,376 గ్రామాల్లో రీ-సర్వే పూర్తయిందని చెప్పారు. 2027 నాటికి భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని వెల్లడించారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల్లో నమ్మకాన్ని పెంచిన కూటమి ప్రభుత్వం, కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల జారీతో మరింత భరోసా కల్పించిందన్నారు. అలాగే 22ఏ భూముల సమస్యలు, మాజీ సైనికోద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధులు, రాజకీయ బాధితుల భూములపై కూడా న్యాయం చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ చొరవతోనే ఈ సంస్కరణలు సాధ్యమయ్యాయన్నారు.




## యాషెస్ టెస్టు సిరీస్ ఆసీస్ కైవసం



### సిడ్నీ టెస్టులో 5 వికెట్ల తేడాతో విజయం..
### 31 వికెట్లతో చెలరేగిన స్టార్క్
### పరుగుల వరద పారించిన ట్రావిస్ హెడ్

యాషెస్ చివరి టెస్టులోనూ ఆస్ట్రేలియా విజయం సాధించింది. సిడ్నీ వేదికగా జరిగిన ఐదో మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై ఆసీస్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. 160 పరుగులు స్వల్ప ఛేదనలో ఆసీస్ 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. మార్నస్ లబుషేన్ (37), జేక్ వెదరాల్డ్ (34) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్ 3, విల్ జాక్స్ 1 వికెట్ దక్కించుకున్నారు. దీంతో ఐదు టెస్టుల యాషెస్ సిరీస్?ను ఆస్ట్రేలియా 4- 1 తేడాతో దక్కించుకుంది. అంతకుముందు ఓవర్ నైట్ స్కోరుతో ఐదో రోజు బ్యాటింగ్ కొనసాగించిన ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 342 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జాకబ్ బెతెల్ (154 పరుగులు) భారీ సెంచరీతో ఆకట్టుకున్నాడు. హ్యారీ బ్రూక్ (42), బెన్ డకెట్ (42) ఫర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, వెబ్?స్టర్ చెరో 3, బొలాండ్ 2, నెసర్ 1 వికెట్ తీశాడు. దీంతో ఆస్ట్రేలియా ముందు 160 పరుగుల స్వల్ప లక్ష్యం నిలిచింది. ఈ లక్ష్యాన్ని ఆసీస్ 5 వికెట్లు కోల్పోయి 31.2 ఓవర్లలో ఛేదించింది. వికెట్ కీపర్ అలెక్స్ కేరీ (16) విన్నింగ్ షాట్ బాదాడు. కామెరూన్ గ్రీన్ 22 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. "మా జట్టు ప్రదర్శన అద్భుతం. అందరూ సమష్టిగా రాణించారు. ముఖ్యంగా స్టార్క్, హెడ్, క్యారీలు ఈ సిరీస్‌లో నిలిచిపోయే ప్రదర్శన చేశారు" అని ఆసీస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ అన్నాడు. ఇక "మేము ఇంతకంటే బాగా ఆడాల్సింది. కానీ ఆస్ట్రేలియా ఐదు టెస్టుల్లోనూ అద్భుతంగా ఆడింది" అని ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ప్రత్యర్థిని కొనియాడాడు. కాగా, ఈ సిరీస్?లో పాట్ కమిన్స్ గైర్హాజరీలో స్మిత్ 4 టెస్టులకు కెప్టెన్‌గా వ్యవహరించాడు.

## 'భారత్‌లో ఆడాల్సిందే..

# బంగ్లాదేశ్‌కు ఐసీసీ వార్నింగ్!




బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. టీ20 వరల్డ్‌కప్‌లో తమ మ్యాచ్‌లు భారత్ నుంచి శ్రీలంకకు షిఫ్ట్ చేయాలన్న అభ్యర్థనను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తిరస్కరించినట్లు తెలిసింది. ఈ మేరకు మంగళవారం బీసీబీకి ఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం. షెడ్యూల్ ప్రకారమే భారత్‌లో వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడాలని, లేదంటే పాయింట్లు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.అయితే ఇటీవల భారత్- బంగ్లాదేశ్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. భద్రతాపరమైన కారణాలు చూపిస్తూ, తమ జట్టు, భారత్‌లో ఆడాల్సిన వరల్డ్‌కప్ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని ఐసీసీకి లేఖ రాసింది. అయితే ఆ అభ్యర్థననే ఐసీసీ తాజాగా తిరస్కరించినట్లు తెలిసింది.వచ్చే నెలలో భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా జరగనున్న టీ20 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ తమ గ్రూప్ దశ మ్యాచ్‌లన్నీ భారత్?లోనే ఆడాల్సి ఉంది. అయితే ఇటీవల బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్‌ను బీసీసీఐ ఆదేశాల మేరకు రీసెంట్?గా కేకేఆర్ జట్టు నుంచి వదిలేయండతో ఇరు దేశాల మధ్య వివాదం ముదిరింది. ఎలాంటి వివరణ లేకుండా తమ దేశ ఆటగాడు ముస్తాఫిజుర్?ను ఐపీఎల్ నుంచి తప్పించడంతో బంగ్లా ఈ నిర్ణయం తీసుకుంది. తమ క్రికెట్ జట్టును భారత్‌కు పంపబోమని బంగ్లా క్రికెట్ బోర్డు అధికారికంగా ప్రకటించింది.ఈ వివాదాల మధ్యే బంగ్లాదేశ్ ప్రపంచకప్‌నకు తమ జట్టును ప్రకటించింది. 15 మందితో కూడిన బృందం పొట్టి కప్పు టోర్నీలో పాల్గొననున్నట్లు ప్రకటన చేసింది. ఈ జట్టుకు లిట్టన్ దాస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇందులో ముస్తాఫిజుర్ రహమాన్ కూడా చోటు దక్కించుకున్నాడు. ప్రస్తుతం బంగ్లాలో దేశవాళీ టోర్నీ బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ కొనసాగుతోంది. ఈ లీగ్‌లో భారత్‌కు చెందిన రిధిమా పాఠక్ ప్రెజెంటర్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే భారత్- బంగ్లాదేశ్ వివాదాల నేపథ్యంలో రిధిమాను కామెంటరీ ప్యానెల్ నుంచి తొలగించారని వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై రిధిమా స్వయంగా క్లారిటీ ఇచ్చారు. తనను తొలగించారని వస్తున్న వార్తలన్నీ అవాస్తవానేనని అన్నారు. ఇరు దేశాల మధ్య ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో తానే స్వయంగా ప్యానెల్? నుంచి తప్పుకున్నట్లు క్లారిటీ ఇచ్చారు.





# ఈ సంక్రాంతికి అన్నీ కుటుంబ కథ చిత్రాలే: చిరంజీవి



ఈ సంక్రాంతికి అన్నీ కుటుంబ కథ చిత్రాలే వస్తున్నాయని, అన్నీ విజయవంతమై నిర్మాతలు సుభిక్షంగా ఉన్నప్పుడే అసలైన సంక్రాంతి అని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఆయన కీలక పాత్రలో, అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రంలో నయనతార కథనాయికగా నటించగా, వెంకటేశ్ ముఖ్య పాత్ర పోషించారు. ఈ సినిమా ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ-రిలీజ్ వేడుకలో చిరంజీవి మాట్లాడుతూ.. ఈ సంక్రాంతి ఒక్క 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాకే కాదు.. తెలుగు సినిమా పరిశ్రమ మొత్తానికి కావాలన్నారు. ప్రభాస్, రవితేజ, శర్వానంద్, నవీన్ పొలిశెట్టి సినిమాలన్నీ విజయాలు సాధించాలని, ఆ విజయాలను ప్రేక్షకులు ఆదరిస్తారని ఆకాంక్షంచారు.

వెంకటేశ్‌తో కలిసి పనిచేస్తే సమయం ఎలా గడిచిపోతుందో తెలియదని చిరంజీవి అన్నారు. జీవిత పరమార్థం గురించి వెంకీ చెబుతుంటే మోడ్రన్ గురువులా అనిపిస్తాడని అన్నారు. సినిమా, వ్యక్తిగత జీవితాన్ని అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తాడని కొనియాడారు. లాస్ ఏంజిల్స్‌లో తామిద్దరం కలిసి ఫోటో దిగినప్పటి నుంచే ఆయనతో సినిమా చేయాలన్న కోరిక ఉందని, ఇప్పుడు అది నిజమైందన్నారు. థియేటర్‌లో తమ కాంబినేషన్‌ను ప్రేక్షకులు ఆస్వాదిస్తారని, క్లైమాక్స్ మరోస్థాయిలో ఉంటుందని అన్నారు. తమ ఇద్దరి కాంబినేషన్‌లో త్వరలోనే ఫుల్ లెంగ్త్ సినిమా చేస్తామని, దానికి తగ్గ కథను సిద్ధం చేసుకోవాలని వేదికపై నుంచే అనిల్ రావిపూడికి చిరంజీవి సూచించారు.

# 'ది రాజాసాబ్' టికెట్ ధర భారీగా పెంపు..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తాజా చిత్రం 'ది రాజాసాబ్ణ సినిమా ప్రీమియర్లు రేపు సాయంత్రం పడనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రీమియర్ షోలకు, టికెట్ ధరల పెంపుకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేపు సాయంత్రం 6 గంటలకు ప్రీమియర్ షోలు పడతాయి.

ప్రీమియర్ షోలకు టికెట్ ధర రూ. 1000గా ఫిక్స్ చేశారు. రేపు సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు స్పెషల్ షోలకు అనుమతి ఇచ్చారు. జనవరి 9 నుంచి మొదటి 10 రోజులు టికెట్ రేట్లు పెంచుకోవచ్చు. సింగిల్ స్క్రీన్లలో టికెట్ ధరపై రూ. 150, మల్టీప్లెక్సుల్లో టికెట్ పై రూ. 200 వరకూ పెంచుకునేలా ప్రభుత్వం అనుమతిచ్చింది. దీంతో సింగిల్ స్క్రీన్లలో టికెట్ ధర రూ. 350 - రూ. 400, మల్టీప్లెక్సుల్లో టికెట్ ధర రూ. 450 -550 వరకూ ఉండనున్నాయి. రోజుకు 5 షోలు వేసుకోవడానికి కూడా పర్మిషన్ ఇచ్చారు. మారుతి డైరెక్షన్‌లో వస్తున్న ఈ హారర్ ఫాంటసీ కామెడీలో ప్రభాస్‌కు జోడీగా మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ నటిస్తున్నారు. సంజయ్ దత్ కీలక రోల్‌లో కనిపిస్తారు. తమన్ మ్యూజిక్ అందించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో టీజీ విశ్వప్రసాద్ దాదాపు రూ. 300 కోట్ల బడ్జెట్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

# శివాజీ ఎంతో కష్టపడి ఇండస్ట్రీలో పైకి ఎదిగారన్న అనసూయ



సీనియర్ యాక్టర్ శివాజీ చేసిన వ్యాఖ్యలపై అనసూయ భరద్వాజ్, చిన్మయి శ్రీపాద లాంటి వారు తీవ్రంగా విమర్శలు గుప్పించారు. తప్పు చేసే వాళ్లను వదిలేసి మాకు నీతులు చెబుతారా అంటూ అనసూయ ఫైర్ అవ్వడంతో ఈ గొడవ 'శివాజీ వర్సెస్ అనసూయ'గా మారిపోయింది. నాగబాబు, ప్రకాష్ రాజ్ లాంటి వారు అనసూయకు మద్దతు పలికారు. సోషల్ మీడియా రెండు వర్గాలుగా విడిపోయింది.

అనసూయ తన రూట్ మార్చి శివాజీ ఉద్దేశాన్ని పాజిటివ్‌గా అర్థం చేసుకుంటూ మాట్లాడారు. శివాజీ ఎంతో కష్టపడి ఇండస్ట్రీలో ఈ స్థాయికి చేరుకున్నారని, ప్రజలు ఆయన మాట వినేంత గౌరవం సంపాదించారని అనసూయ పేర్కొన్నారు. ఆడపిల్లల భద్రత కోసం ఆయన పడిన ఆరాటం వెనుక మంచి ఉద్దేశమే ఉందని ఒప్పుకున్నారు. అయితే కేవలం అమ్మాయిలకు మాత్రమే కాకుండా అబ్బాయిలకు కూడా వాళ్ల బాధ్యతను గుర్తు చేసి ఉంటే ఈ వివాదమే రాదని సున్నితంగా సర్దిచెప్పారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అనసూయ సున్నితమైన ఈ స్పందనతో కొద్ది రోజులుగా సాగుతున్న మాటల గొడవకు ఒక మంచి ముగింపు పడినట్లయింది.




Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**